

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
1
12 పేజీలు , గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలి

- యువత తప్పకుండా ఓటింగ్‌లో పాల్గొనాలి
- ఓటింగ్ శాతం పెంచేందుకు కృషి
- డిప్యూటీ డీఈవో, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

7లో...

'పోల్ క్యూ రూట్'

- మొదటి సారీగా యాప్‌లతో పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ తెలుసుకోవచ్చు



7లో...

నేడే పోలింగ్

- ఏర్పాట్లు పూర్తి
- అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ క్యాస్టింగ్
- 1500 మంది ఓటర్లకో పోలింగ్ సెంటర్
- 'మీట్ ది ప్రెస్'లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

నేడు జరగనున్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేసినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన 'మీట్ ది ప్రెస్'లో ఆయన ఎన్నికల ఏర్పాట్ల వివరాలను వెల్లడించారు. 1500 ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేసినట్టు తెలిపారు. జిల్లాలో మొత్తం 28,19,0 67 మంది ఓటర్లు ఉన్నారు. వీరిలో 14,59,629 మంది పురుష ఓటర్లు, 13,59,057 మంది మహిళా ఓటర్లు, 381 మంది థర్డ్ జండర్స్ ఓటర్లు ఉన్నట్టు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 2439 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. క్రిటికల్ పోలింగ్ స్టేషన్లతోపాటు జిల్లాలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో వెబ్ క్యాస్టింగ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ వెబ్ క్యాస్టింగ్ బుధవారం నుంచి అమల్లోకి వస్తుందని, దీని వల్ల ఏ ఫిర్యాదు నిజమో.. ఏ ఫిర్యాదు అబద్ధమో తెలిసిపోతుందన్నారు. దీని వల్ల తప్పుడు సమాచారం బయటికి వెళ్లకుండా ఉంటుందని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లోని అవుట్ సైడ్‌లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ సీసీ కెమెరాలు పోలింగ్ స్టేషన్ పరిసర ప్రాంతాలను కవర్ చేస్తాయని చెప్పారు. క్యూ లైన్లను సైతం కలెక్టరేట్ నుంచే మానిటర్ చేసేలా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు.

2 లో...

పోలింగ్‌కు సర్వం సిద్ధం



- జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. బుధవారం జిల్లా ఎన్నికల అధికారి హైదరాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన ఆయా నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ అండ్ రిసెప్షన్ సెంటర్ పరిశీలించారు.

3 లో...

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

ఎన్నికల సామగ్రి పంపిణీ



నవతెలంగాణ - ఎల్బీనగర్

తెలంగాణ శాసనసభ ఎన్నికలు 2023 నేపథ్యం లో గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గం సరూర్‌నగర్ ఇన డోర్ స్టేడియంలో రిటర్నింగ్ అధికారి ఎస్. పంకజ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఐఏఎస్ అధికారి జనరల్ అబ్జర్వర్ శ్రీరామ్ కుమార్ సథురప్పన్, అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ సందర్శించి, పరిశీలి ంచారు. ఈ కార్యక్రమంలో ఎల్బీనగర్ నియోజకవర్గం ఎన్నికల సిబ్బంది, ఎల్బీనగర్ ఈఆర్ఓ రవీందర్ కుమార్, ప్రసాద్ రావు, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

శాసనసభ ఎన్నికలకు సర్వం సిద్ధం





నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ నియోజకవర్గంలో శాసనసభ ఎన్నికలకు సర్వం సిద్ధం చేశారు. అధికారులు గురువారం జరుగనున్న ఎన్నికల కోసం అధికార యంత్రాంగం సర్వం సన్నద్ధమైందని ఈ మేరకు దోమలగూడలోని ఏవి కాలేజీ ప్రాంగణంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల రిటర్నింగ్ అధికారి లక్ష్మీ నారాయణ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ముషీరాబాద్ అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఎన్నికల నిర్వహణ కోసం 105 భవనాల్లో 289 పోలింగ్ స్టేషన్లల్లో ఎన్నికల పోలింగ్ ప్రక్రియను ప్రశాంతంగా నిర్వహించడానికి పటిష్ఠ ఏర్పాట్లు చేశారు. ముషీరాబాద్ ఎన్నికల బరిలో 31 మంది అభ్యర్థులు ఉన్నారు. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్, సీపీఐ (ఎం), ధర్మసమాజ్ పార్టీ, బీఎస్పీ, యుగ తులసీ పార్టీ, నవరంగ్ కాంగ్రెస్ పార్టీ, ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ, బలిరజ పార్టీ, ఇండియాన్ ప్రజా కాంగ్రెస్, ఆలిండియా హిందుస్థాన్ కాంగ్రెస్ పార్టీ, దళిత బహుజన పార్టీ, ఇండియా ప్రజాబంధు పార్టీ, ప్రజా ఏక్త పార్టీ, జన రాజ్యం పార్టీ, ఆదాబ్ పార్టీ, జై మహాభారత్ పార్టీతో పాటు మిగిలిన వారి ఇండిపెండెంట్ గా పోటీ చేస్తున్నారు. నియోజకవర్గంలో ఓటర్లు 3,01,788 కాగా, అందులో పురుషులు 1,55,108 మంది కాగా మహిళా ఓటర్లు 1,46,607 మంది, ఇతరులు 13 మంది ఉన్నారని తెలిపారు. సీనియర్ సిటిజన్లు 6,780 మంది కాగా, 18-20 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్లు 4,568 మంది, దివ్యాంగులు 1,659 మంది ఉన్నారు. ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఐదుగురు ఎన్నికల సిబ్బంది విధులను నిర్వర్తించ నున్నామ్ని తెలిపారు. తొమ్మిది స్కాడ్‌లు, 20 సెక్టోరియల్ ఆఫీసర్స్, 600 మంది ఎన్నికల్లో విధులను నిర్వర్తిసున్నారు. 289 పోలింగ్ స్టేషన్లకు గాను 300 ఈవీఎంలు ఏర్పాటు చేశామని, ఏమైనా సాంకేతిక ఇబ్బందులు వస్తే అదనంగా 60 ఈవీఎంలను అందుబాటులో ఉంచామన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించు కొని ఓటింగ్ శాతాన్ని పెంచాలని కోరారు. పోలింగ్ కేంద్రాలలో ప్రత్యేక సదుపాయాలు కల్పించామని ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని తెలిపారు.



ఓటు హక్కును వినియోగించుకుని

ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి

నవతెలంగాణ-అంబర్‌పేట:

ప్రజలు తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని బీజేపీ ఓబీసీ మోర్చా సోషల్ మీడియా నేషనల్ మెంబర్ పెరిక సురేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో చారిత్రాత్మకంగా ప్రధాని నరేంద్ర మోడీ మూడు రోజుల ఎన్నికల ప్రచార పర్యటన, ముగ్గురు సీఎంలు, కేంద్రమంత్రులు, జాతీయ అధ్యక్షునితోపాటు 150మందికి పైగా జాతీయ నేతలు, 200మంది రాష్ట్ర నేతలతో నిర్వహించిన ప్రచార వ్యూహం ఫలించిందనీ పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల మేనేజ్‌మెంట్ కమిటీ, సభ్యుల ప్రభావంతమైన పనితీరు పట్ల ప్రధాని సంతృప్తిని వ్యక్తం చేశారని సురేష్ తెలిపారు. ప్రధాని మోడీ, హొంమంత్రి అమిత్‌షా, జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, యూపీ సీఎం యోగీ, అస్సాం సీఎం హేమంత బిష్వా తదితర ప్రభావవంతమైన నేతల మద్దతుతో అఖండ విజయాన్ని సాధించగలదని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు డా. కె. లక్ష్మణ్, జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్, ఈటల రాజేందర్ వంటి నేతల ప్రచారం, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్, ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగల సహకారం పెద్ద ఎత్తున లభించిందని తెలిపారు. ఎలక్షన్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు ప్రేమందర్ రెడ్డి, బంగారు శృతి, కాసం వెంకటేశ్వర్లు, బాల్‌రాజ్, కిలారు దిలీప్, వెంకట్ రెడ్డి, కోఆర్డినేటర్ పెరిక సురేష్, ఆరు జోన్‌ల సమన్వయకర్తలు, సుభాష్ చందర్ జీ, ఆలె భాస్కర్, రాజ్ సంజయ్, నందనం దివాకర్, వెంకట్, శరత్ సింగ్ రాకేష్ వంటి కీలక నేతల పాత్ర పోషించారని పెరిక సురేష్ వివరించారు.

నేడే పోలింగ్



(మొదటి పేజీ తరువాయి)

ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. పోలింగ్ స్టేషన్ ప్రాంగణంలో 5 లోపు వచ్చి క్యూ లైన్‌లో నిలబడి ఉంటే వారు కూడా ఓటు వేసే ఛాన్స్ ఉందని తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. ఈ రెండు రోజులు ప్రింట్ మీడియాలో సర్టిఫైడ్ యాడ్స్‌కు మాత్రమే అనుమతి ఉందని, ఇందుకు ఇప్పటి వరకు 16 మంది అభ్యర్థులు రెక్వెస్ట్ చేసుకున్నట్టు తెలిపారు. పోలింగ్ ముగిసిన తర్వాత ఈవీఎంలను క్లోజ్‌డ్ కంటైనర్‌లో తరలిస్తారని, వాటికి జీపీఎస్ ట్రేసింగ్ అమర్చుతారని తెలిపారు. మొదటి, చివరి కంటైనర్లకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తారని చెప్పారు. ఈ జీపీఎస్ ట్రేసింగ్ ద్వారా కంటైనర్లు ఎటు వెళ్తున్నాయి.. ఎక్కడి వరకు వచ్చాయి.. లాంటి సమాచారం ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని తెలిపారు. కౌంటింగ్ సెంటర్‌లో ప్రత్యేకంగా మీడియా ఎన్‌క్లోజర్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. పొలిటికల్ పార్టీలకు ఈ మూడు రోజులు కౌంటింగ్ సెంటర్ వద్ద సీసీ కెమెరాల లైవ్ స్ట్రీనింగ్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 1070 మందికిగాను 1007 మంది హోం ఓటింగ్‌ను వినియోగించుకున్నట్టు తెలిపారు. గతేడాది 3,151 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకుంటే ఈ ఏడాది మంగళవారం వరకు 7,628 మంది ఓటు వేసినట్టు పేర్కొన్నారు. వీరంతా ఎన్నికల విధుల్లో ఉన్నట్టు తెలిపారు. 1507 బ్యాలెట్లు బయటికి పంపించారని, వీరంతా ఇతర జిల్లాల్లో ఎన్నికల విధుల్లో ఉన్నట్టు తెలిపారు. 732 సర్వీస్ ఓట్లు ఉన్నాయని, వీరికి బ్యాలెట్లు పంపించామని, డిసెంబర్ 3వ తేదీ వరకు వీరి బ్యాలెట్లను స్వీకరిస్తామని తెలిపారు. పోలింగ్ స్టేషన్ నుంచి 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. క్రిటికల్ లోకేషన్లు 135 ఉండగా, 495 పోలింగ్ స్టేషన్స్ ఉన్నట్టు తెలిపారు.

కౌటింగ్‌కు ఏర్పాట్లు ఇలా..

కీసర మండలం బోగారంలోని హోలీ మేరీ కాలేజీలో కౌంటింగ్ నిర్వహించనున్నట్టు తెలిపారు. ఇందుకు ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. మేడ్చల్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గాలకు 28 రౌండ్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. మల్కాజిగిరి నియోజకవర్గానికి 22 రౌండ్లు, 20 టేబుల్స్, కూకట్‌పల్లికి 21 రౌండ్స్, 20 టేబుల్స్, ఉప్పల్‌కు 21 రౌండ్స్, 20 టేబుల్స్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశాం

● తహసీల్దార్ రవీందర్ దత్తు

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

రాజ్యాంగబద్ధమైన ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకో వాలని తహసీల్దార్ రవీందర్ దత్తు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. పోలింగ్‌కు సం బంధించిన ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు.అందుకు సం బంధించిన ప్రక టనను బుధవారం విడుదల చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం (48) పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో నేడు జరిగే పోలింగ్ కేంద్రాలకు అన్ని వసతులతో కూడిన ఏర్పాట్లను పూర్తీ చేసినట్టు తెలిపారు. ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఓటర్ల ముసాయిదా జాబితా 2023 ప్రకారం గతంలో 139 పోలింగ్ స్టేషన్ లు ఉండగా, ప్రస్తుతం 24 పోలింగ్ కేంద్రాలు అదనంగా పెరిగా యని, దీంతో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 163కు చేరిందన్నారు. మండల పరిధిలో మొత్తం 1,60, 7,452 మంది ఓటర్లు ఉండగా ఇందులో పురుషులు 85, 101, మహిళలు 82,320, థర్డ్ జెండర్ 31 మంది ఉన్నారని ఆయన వివరించారు.

ఎన్నికలకు సర్వం సిద్ధం



పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలు, సిబ్బంది తరలింపు..

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

గోషామహల్ నియోజకవర్గంలో పోలింగ్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని గోషామహల్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి వి.విక్టర్ తెలిపారు. బుధవారం కోఠిలోని డీఆర్‌సీ కేంద్రం నుంచి అన్ని పోలింగ్ కేంద్రాలకు ఈవీఎంలను, పోలింగ్ సిబ్బంది తరలించారు. పోలింగ్ కేంద్రాలలో దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. దాదాపు రెండు వేల మందిని సిబ్బంది పోలింగ్ కోసం ఏర్పాటు చేసామ న్నారు. అన్ని పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ సరైన వెబ్ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తామన్నారు.

అన్ని పోలింగ్ కేంద్రాలకు బస్సుల ద్వారా ఈవీఎంలను, సిబ్బందిని తరలించామన్నారు. పోలింగ్ కేంద్రాల కు ఓటర్లులు వచ్చి ఓటు హక్కును వినియోగించు కునే విధంగా వారికి పూర్తి పోలీస్ బందోబస్తు ను ఏర్పాటు చేశామన్నారు. గోషామహల్ నియోజక వర్గంలో 2,70,623 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం ఏడు గంటలకు పోలింగ్ ప్రారంభమవుతుంద న్నారు. సాయంత్రం ఐదు గంటల వరకు పోలింగ్ కొనసాగుతుందన్నారు. ఎన్నికల బరిలో బీఆర్ఎస్ నుంచి నందకిషోర్ వ్యాస్, బీజేపీ నుండి రాజా సింగ్, కాంగ్రెస్ నుండి మొగిలి సునీత రావు, ప్రజా ఏక్తా పార్టీ నుండి బోనాల శ్రీనివాస్ లతో పాటు మొత్తం 23 మంది బరిలో ఉన్నారన్నారు. గోషా మహల్ నియోజకవర్గంలో అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు పోలీస్ నోడల్ మోడల్ ఆఫీసర్, ఏసిపి కోట్ల వెంకటరెడ్డి తెలిపారు. ప్రజలు నేరుగా ఓటు హక్కును వినియో గించుకునే విధంగా పోలీస్ శాఖ పూర్తి బందోబస్తు చేపడుతుందన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుంద న్నారు. ఎవరైనా గుమ్మి గుడితే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

జిల్లా లో 180 మోడల్ పోలింగ్ స్టేషన్లు



నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 180 థిమాటిక్ (మోడల్) పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. జిల్లాలోని 15 నియోజకవర్గాల పరిధిలో మొత్తం వివిధ కేటగిరీలకు చెందిన మోడల్ పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో నియోజకవర్గానికి 5 చొప్పున 75 మహిళా పోలింగ్ కేంద్రాలు, మరో 5 చొప్పున 75 మోడల్ పోలింగ్ కేంద్రాలతోపాటు పీ.డబ్ల్యు.డీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 15 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా యూత్ కోసం నియోజకవర్గానికి ఒకటి చొప్పున మరో 15 మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహిళా పోలింగ్ స్టేషన్‌లో మహిళ లే ఎన్నికల విధులు నిర్వహిస్తారని, యూత్, పీడబ్ల్యూడీ పోలింగ్ స్టేషన్‌లో పీడబ్ల్యూడీ, యూత్ సిబ్బందితోనే నిర్వహించబడుతుందని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు.

పోలింగ్‌కు సర్వం సిద్ధం

(మొదటీ పేజీ తరువాయి)

ముందుగా జిల్లా ఎన్నికల అధికారి అరోరా లీగల్ సైన్స్ అకాడమీలో ఏర్పాటు చేసిన బహదూర్‌పుర నియోజకవర్గం డీ.ఆర్.సీ సెంటర్‌ను పరిశీలించారు. తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం కోఠి మహిళా కళాశాలలో ఏర్పాటు చేసిన గోషామహల్ నియోజకవర్గం డీ.ఆర్.సీ సెంటర్, అదేవిధంగా యూసుఫ్ గూడలోని కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గాల డీ.ఆర్.సీ సెంటర్, సరోజినీ నాయుడు వనిత మహా విద్యాలయలో ఏర్పాటు చేసిన యకుత్ పుర డీ.ఆర్.సీ సెంటర్, కమలా నెహ్రూ పాలిటెక్నిక్‌లో ఏర్పాటు చేసిన చార్మినార్ నియోజకవర్గం డీ.ఆర్.సీ సెంటర్‌ల ను పరిశీలించారు. కోట్ల విజయ భాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో ఖైరతాబాద్, జూబిలీ హిల్స్ నియోజకవర్గాల డీ.ఆర్.సీ సెంటర్‌ను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్‌తో పాటు జిల్లా ఎన్నికల అధికారి పరిశీలించారు. ఈ సందర్భంగా



ఎన్నికల అధికారి జిల్లాలో మొత్తం 15 నియోజకవ ర్గాలలో 369 సెక్టార్ రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. జిల్లాలో 4119 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ చేస్తున్నట్లు అంతే కాకుండా కొన్ని లొకేషన్లలో పోలింగ్ కేంద్రాల చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి పరిశీలించడం జరుగుతుందన్నారు. ఈ ఎన్నికల సందర్భంగా 312 అభ్యర్థులు పోటీలో ఉన్నారని తెలిపారు. పోలింగ్ అధికారులు, సిబ్బంది కొరత లేదని అదనంగా 20 శాతం సిబ్బంది సిద్ధంగా ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఓటింగ్ శాతం పెంచేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేశాం

- ఓటు హక్కును అందరూ వినియోగించుకోవాలి
- ఎన్నికల నిబంధనలు పాటించాలి
- తహసీల్దార్ రవీందర్ దత్తు

నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

రాజ్యాంగ బద్ధమైన ఓటు హక్కును ప్రతీ ఒక్కరు వినియోగించుకోవాలని తహసీల్దార్ రవీందర్ దత్తు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. తెలం గాణ శాసనసభ ఎన్నికల దృష్ట్యా మండలంలో పోలింగ్‌కు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. అందుకు సంబంధించిన ప్రకటనను బుధవారం విడుదల చేశారు. ఇబ్రహీం పట్నం నియోజక వర్గం(48) పరిధిలోని అబ్దుల్లాపూర్‌మెట్ మండలంలో నేడు జరిగే పోలింగ్ కేంద్రాలకు అన్ని వసతులతో కూడిన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు తెలిపారు. ఓటర్లకు ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ఓటర్ల ముసాయిదా జాబితా 2023 ప్రకారం గతంలో 139 పోలింగ్ స్టేషన్లు ఉండగా, ప్రస్తుతం 24 పోలింగ్ కేంద్రాలు అదనంగా పెరిగాయని, దీంతో మొత్తం పోలింగ్ కేంద్రాల సంఖ్య 163కు చేరిందన్నారు. మండల పరిధిలో మొత్తం 1,60, 7,452 మంది ఓటర్లు ఉండగా..ఇందులో పురుషులు 85,101, మహిళలు 82,320, థర్డ్ జెండర్ 31 మంది ఉన్నారు.

ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

- సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తి..
- బూత్‌కు చేరిన ఎన్నికల సామగ్రి..





నవతెలంగాణ-ఓయూ

గంటల వ్యవధిలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో సికింద్రాబాద్ నియోజకవర్గ (70), అధికారులు ఎన్నికల సామాగ్రీ పంపిణీ పక్రియ పూర్తి చేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం దూరవిద్య క్లాస్ రూమ్ కాంప్లెక్స్ (డీఆర్సీ) కేంద్రంగా, పోలీసులు ఎస్కాట్స్ తో 20 రూట్స్‌కు 63 బస్సుల్లో తరలించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఏసీపీ జైపాల్ రెడ్డి పర్యవేక్షణలో ప్రతి అంశాన్ని పరిశీలిస్తున్నారు. ఓటర్లకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పోలింగ్ కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు సికింద్రాబాద్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎల్లారెడ్డి, అధికారులు పాండు నాయక్, పద్మసుందరి, సూదంష్, హేమలత, నటరాజ్, భూజేందర్ బాబు, శ్రీధర్ రెడ్డిలు మొత్తం ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. సికింద్రాబాద్‌లో 2 లక్షల 62 వేల 517 మంది ఓటర్లు ఉన్నారని, 102 కేంద్రాల్లో 223 పోలింగ్ బూత్‌లను 101 కార్యాలయల్లో ఏర్పాటు చేశారు. 4,567 మంది ఉద్యోగులతోపాటు 150 మంది వాలంటీర్లు విధుల్లో ఉన్నారు. 326 మంది వివిధ హెూదాల్లో పోలీసులు విధుల్లో పాల్గొంటారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటర్లు తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని ప్రజలకు సూచించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 53.3% ఓట్లు పోల్ అయిన విషయం తెల్సిందే. మరి ఈ ఎన్నికల్లో పోలింగ్ శాతం ఎంత వరకు పెరుగుతుందా లేదా తగ్గుతుందో వేచి చూడాల్సిందే. మొత్తం 25 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు.

జోరుగా డబ్బుల పంపిణీ

ప్రధాన పార్టీల అభ్యర్థులు బస్తీలు, కాలనీలు, మహిళ సంఘాలే లక్ష్యంగా పంపిణీ

నవతెలంగాణ-ఓయూ

ఎన్నికల గెలుపులో భాగంగా సికింద్రాబాద్ నియోజకవర్గ పరిధిలో ప్రధాన పార్టీల అభ్యర్థులు భారీగానే ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు శతవిధాల ప్రయత్నాలు చేసున్నారు. ప్రధానంగా మురికివాడల్లో, కాలనీలు, బస్తీల్లో మహిళ సంఘాలు, చోట మోట లీడర్స్, ప్రజా కుల సంఘాల నేతలే లక్ష్యంగా చేసుకుని వారి కార్యకర్తలు, కుటుంబసభ్యులు, నమ్మకస్తుల ద్వారా నేరుగా నగదు పంపిణీ చేస్తూ ఆన్‌లైన్ ద్వారా కూడా నగదు బదిలీ చేస్తున్నారు. ఒక్క అవకాశం ఇవ్వాలని కోరుతున్నారు. ఇక మద్యం షాపులకు సెలవులు కావడంతో ముందస్తుగానే అభ్యర్థులు పలు డివిజన్స్ పరిధిలో మద్యం ముందే తరలించి ప్రధాన కార్యకర్తలకు పంపిణీ చేస్తున్నారు. ఒక్క ఓటర్‌కి రూ.1000 నుండి రూ. 2 వేల వరకు అందజేస్తున్నారు. ఇక 3 ప్రధాన పార్టీల్లో బూత్ ల బాధ్యత నాకు అంటే నాకే ఇవ్వాలని స్థానికంగా ఉన్న ప్రధాన నేతలు, కార్యకర్తలు పోటీ పడ్డారు. కొందరు బూత్‌ల బాధ్యత ఇవ్వలేదని గుర్రుగా ఉన్నారు. ఇక మహిళ సంఘాల నాయకురాళ్లు ప్రచారం నుండి నిధుల పంపిణీ వరకు ప్రధాన పాత్ర పోషించారు. ఇక కొసమెరుపు ఏమిటీ అంటే డబ్బులు పంపిణీ చేయకుండా వారి వారి కార్యకర్తలు, లీడర్స్ విధుల్లో అప్రమత్తంగా ఉంటూ వాహనాలపై చక్కెర్లు కొట్టారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

బీఎన్ఐ క్యాపిటల్ చాప్టర్ విజ్ఞప్తి..


నవతెలంగాణ-బంజారా హిల్స్

తెలంగాణ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బీఎన్ఐ క్యాపిటల్ చాప్టర్ స్పష్టం చేసింది. తెలంగాణ ఎన్నికల నేపథ్యంలో బీఎన్ఐ క్యాపిటల్ చాప్టర్ బుధవారం రాడిసన్ బ్లూ హెూటల్ సమావేశంలో వంద మందికి పైగా సభ్యులు రాజకీయ నాయకుల వలే దుస్తులు ధరించి ప్రజాస్వామ్య ప్రక్రియలో పాల్గొనడం తాలుకా ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఓటు హక్కును వినియోగించుకోవడం ద్వారా రాష్ట్రానికి, దేశానికి మంచి చేసిన వారవుతారని పేర్కొన్నారు. ఓటు అనేది బలమైన ఆయుధమని, దానిని ఉపయోగించుకోవాల న్నారు. కుటుంబంతో నూ, స్నేహితులతోనూ, పొరుగు వారితోనూ కలిసి తమ ఓటు హక్కును



వినియోగించుకోవాలని పారిశ్రామికవేత్తల బృందం తెలంగాణ ఓటర్లకు విజ్ఞప్తి చేసింది. ఇది ఇలా ఉంటే ఖైరతాబాద్ లోని 97వ పోలింగ్ కేంద్రంలో మహిళకు ప్రత్యేక ఓటు హక్కు వినియోగించుకునే వెసులు బాటు ఏర్పాటు చేశారు.

పరిశోధన పత్రం సమర్పించిన ప్రొ.హమీదాబి



నవతెలంగాణ-ఓయు

దుబాయ్‌లోని బిట్స్ పిలానీ వేదికగా ఉస్మానియా విశ్వవిద్యాలయ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ హమీదాబి తన పరిశోధనా పత్రాన్ని సమర్పించారు. ఓయూలో మౌగ్రోబయాలజీలో అధ్యాపకులుగా పనిచేస్తున్న ఆమె " పర్యావరణ సుస్థిరత - కొత్త నమూనాలు, అభివృద్ధి " అనే అంశంపై ఈ నెల 26 నుంచి 29 వరకు దుబాయ్ లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో "మల్టీ ఫంక్షనల్ మైక్రోబియల్ సర్ఫ్యాక్టెంట్స్ ఫర్ సస్టైనబుల్ ఆగ్రో - ఫుడ్ ఇండస్ట్రీ" అనే అంశంపై తాను చేసిన పరిశోధనపై సమర్పించారు. యూఏఈ, భారత్, అమెరికా, కెనడా, ఉజ్బెకిస్తాన్, మొరాకో దేశాల నుంచి దాదాపు 300 మంది ప్రతినిధులు ఈ సదస్సుకు హాజరయ్యారు. వాతావరణ మార్పు, ఆహార భద్రత, నీటి నిర్వహణ, ముడి చమురు కాలుష్యాన్ని తగ్గించటం సహా ఆయా అంశాలపై అకాడమిక్, పరిశ్రమ నిపుణులు చర్చించారు. డాక్టర్ హమీదాబీ దుబాయ్‌లో జరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొని పరిశోధనా పత్రం సమర్పించటం పట్ల వీసీ ప్రొ. రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ.పి. లక్ష్మీనారాయణలు అభినందనలు తెలిపారు.

అవాంఛనీయ ఘటనలకు చోటు లేదు

డీసీపీ జోయల్ డెవిస్ ఐపీఎస్



నవతెలంగాణ-బంజారా హిల్స్



అవాంఛనీయ ఘటనలకు చోటు లేకుండా ప్రతి పౌరునికి శాంతి యుతమైన వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునే వెసులు బాటు కల్పిస్తూ పటిష్ఠమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించే విధంగా విధులు నిర్వహించేలా ఏర్పాట్లు పూర్తయ్యాయని వెస్ట్ జోన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫిలింనగర్‌లో డీసీపీ జోయల్ డెవిస్ ఐపీఎస్ తెలిపారు. ఏసిపి హరినాథ్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ లతో పాటు పోలీస్ స్టేషన్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో కలిసి ప్రత్యేక ఎన్నికల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల అధికారులతో కలిసి ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా అవకాశం కల్పించాలని తెలిపారు.

'పుల్లూరి వాసవి సమాజానికి చేసిన సేవలు మరువలేనివి'

నవతెలంగాణ-హిమాయత్ నగర్

ప్రముఖ సంఘ సేవకురాలు, భారత లోకదళ్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పుల్లూరి వాసవి సమాజానికి చేసిన సేవలు మరువలేనివని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు, సుప్రీంకోర్టు న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ కొనియాడారు. మహమ్మారి కరోనా సమయంలో పేదలకు అన్నదా నాలు, బియ్యం, నిత్యావసర వస్తువులు, వస్త్రాలను పంపిణీ చేసి తనవంతుగా ఆదుకున్నారని, ముఖ్యంగా మహిళలు, చిన్నారుల సంక్షేమం కోసం ఆమె ఎంతో కృషి చేశారని ఆయన తెలిపారు. బుధవారం హిమాయత్ నగర్‌లోని లోక్ దళ్ పార్టీ కార్యాలయంలో జరిగిన పుల్లూరి వాసవి సంతాప సభలో ఆయనతో పాటు భారత లోక్ దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఆమె భర్త పుల్లూరి వెంకట రాజేశ్వరరావు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ లోక్ దళ్ పార్టీలో మహిళా విభాగం అధ్యక్షురాలిగా కొనసాగుతూ మహిళల హక్కులు, డిమాండ్ల సాధన కోసం ఎంతో



కృషి చేశారని, ముఖ్యంగా మహిళలకు చట్ట సభల్లో రిజర్వేషన్లు కల్పించాలని రెండు దశాబ్దాల క్రితమే ఛలో ఢిల్లీ ఆందో ళన కార్యక్రమం చేపట్టారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆమె సేవలను గుర్తు చేసుకుని మహిళల అభ్యున్నతి, సంక్షేమం కోసం అందరూ కృషి చేయాలని కోరారు. వెంకట రాజేశ్వరరావు సతీమణి పుల్లూరి వాసవి మృతి ఆయనకు, పార్టీకి తీరని లోటన్నారు. ఆమె సేవలను స్ఫూర్తిగా తీసుకుని కార్యకర్తలు ప్రజలకు సేవలు అందించాలని ఆయన సూచించారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

కుత్బుల్లాపూర్‌లో 582 పోలింగ్ కేంద్రాలు

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ఈరోజు ఉదయం 7 నుంచి ప్రారంభమై సాయంత్రం 5 వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగునుంది. ఈ నేపథ్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో అధికారులు 582 బూతులు ఏర్పాటు చేశారు. గతంలో నమోదైన ఓటింగ్‌ను దృష్టిలో పెట్టుకొని ఈసారి పోలింగ్ శాతం పెంచాలని భావిస్తుంది. తుది ఓటర్ల జాబితా ప్రకారం కుత్బుల్లాపూర్‌లో 6,99,042 మంది ఓటర్లు ఉన్నారు. వీరి కోసం 582 పోలింగ్ బూతులను ఏర్పాటు చేసి ఒక్కొక్క పోలింగ్ బూత్‌లో 11 వందల నుంచి 12 వందల ఓట్లు ఉండే విధం గా చేశారు. ఒక్కొక్క పోలింగ్ బూత్‌కు ఒక్కో బీఎల్ఓను నియమించారు. బందోబస్తు ఏర్పాటు చేశారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి



- అవోప జిల్లా కార్యదర్శి జయకుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియూగించుకోవాలని కూకట్‌పల్లికి చెందిన ఆర్యవైశ్య ఆఫీషల్స్ అండ్ ప్రొఫెషన్స్ (అవోప) మేడ్చల్ జిల్లా కార్యదర్శి ఎల్లకొండ జయకుమార్ గుప్త బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగే పోలింగ్‌లో 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును తప్పక వేయాలన్నారు. రాష్ట్ర అభివృద్ధి, భవిష్యత్తును నిర్ణయించే ఓటు నమోదును ఎవ్వరూ విస్మరించవద్దన్నారు. ఎన్నికల అధికారులు ఇప్పటికే పోలింగ్ బూత్ వద్ద ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు. అదే విధంగా పోలింగ్ స్టేషన్ల వద్ద సి.సి.కెమెరాల పర్యవేక్షణతో పోలీస్ బందోబస్తును సైతం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ ఓటర్ స్లిప్‌తో పాటుగా ప్రభుత్వ గుర్తింపు కార్డును తీసుకువచ్చి ఓటు నమోదు చేసుకోవాలని జయకుమార్ గుప్త విజ్ఞప్తి చేశారు.

పోలింగ్ బూత్ ఏజెంట్లకు సమావేశం ఏర్పాటు



- కోలను శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిలిచారు. పార్టీ గెలుపు కొరకు నిరంతరాయంగా రోడ్డు షోలు, ప్రచారాలు సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం పోలింగ్ బూత్‌లలో కూర్చునే ఏజెంట్లకు మీటింగ్ ఏర్పాటు చేసి అలాగే కార్యకర్తల అందరితో మాట్లాడి ఎలా ఉండాలో ఎలా నడుచుకోవాలో తెలియజేశారు. ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించారు. అలానే గురువారం పోలింగ్ నేపథ్యంలో నిర్వహించాల్సిన విధివిధానాలను క్షుణ్ణంగా ప్రతి ఒక్కరికి సులభంగా అర్థమయ్యేటట్టు వివరించారు. ప్రతి ఒక్కరూ తమకు అప్పగించు బాధ్యతలను చక్కగా నిర్వహించాలని తెలియజేశారు.

తెలంగాణ భవన్‌లో రక్తదాన శిబిరం



నవతెలంగాణ-దుండిగల్

దీక్షా దివస్ సందర్భంగా ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, మేడ్చల్ జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో తెలంగాణ భవన్‌లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి కేటీఆర్ హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల జీవితాలను పట్టించుకోని రాజకీయ పార్టీలు

- సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్



నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల తుది దశకు చేరుకుంది. ఈ సందర్భంగా ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ ఈ రోజే ఓట్ల పండుగ, కానీ కార్మికుల జీవితాల్లో చీకటి రోజులే అన్నారు. ఏ రాజకీయ పార్టీలు కూడా వారి మ్యానిఫెస్టోలో కార్మికుల కనీస వేతనాల ప్రస్తావనే లేదు. హైదరాబాద్ చుట్టూ పారిశ్రామిక ప్రాంతాలు ఉన్న పెద్ద నగరంగా హైదరాబాద్‌గా నిలిచింది. లక్షల్లో కార్మిక వర్గం కంపెనీలో కార్మికులుగా పనిచేస్తున్నారు. కార్మికుల సమస్యలపై కార్మిక వర్గం ఎన్నో సంవత్సరంలో పోరాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వర్గంపై ఎలాంటి కనికరం చూపడం లేదని పేర్కొన్నారు. కార్మిక చట్టాలలో సవరణ చేయాల్సిన అవసరం ఉన్నది అయినా ఇప్పటివరకు కార్మిక చట్టాలను సవరణ చేయడం లేదు డాక్టర్ ఆక్స్టాయ్ చెప్పినట్టు ప్రతి కార్మికునికి కనీస వేతనం రూ. 21 వేల జీతం ఉండాలని చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి స్పందన లేకుండా పట్టించుకున్న పాపన్న పోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకి రూ.5 నుంచి మొదలు అయి రూ.9 లు మాత్రమే ఇస్తూ కార్మికులను కట్టు బానిసలగా చేస్తూ శ్రమ దోపిడీ చేస్తున్నాయి. రాష్ట్ర వ్యాప్త రంగాల కార్మికుల సమస్యలు కూడా పరిష్కారం చెయ్యడం లేదు. అసంఘటిత కార్మికుల జీవితాలు గాలిలో దీపంలా తయారు అయ్యింది. ఎన్నికల్లో కార్మికవర్గం ఆలోచించి తమ ఓటు హక్కును కార్మిక వర్గం గురించి ఆలోచించే రాజకీయ పార్టీలకు ఓటు వేసి బలపరచాలని కోరారు. దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలు విపరీతంగా పెరిగయాన్నారు. నిరుద్యోగ సమస్యలను పట్టించుకోవడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా వైఫల్యం చెందాయి. స్వయం ఉపాధి కల్పించడంలో పూర్తిగా వైఫల్యాలు చెందాయని తెలిపారు. యువత దేశ రాష్ట్రాలలో బిక్కుబిక్కుమంటు జీవనం కొనసాగుతుంది. ప్రజాస్వామ్య దేశంలో ఓటు అనేది మా జీవితాలను మార్చేది కాబట్టి ఆలోచించి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు.

జెఎన్‌టీయూహెచ్ పరిధిలో R18, R 22 విద్యార్థులను ప్రమోట్ చేయాలి

- ప్రతిసారి విద్యార్థుల భవిష్యత్ రోడ్డుపై పెడుతున్న జెఎన్‌టీయూహెచ్ అడ్మినిస్ట్రేషన్ వైఖరి మార్చుకోవాలి
- ఎస్ఎఫ్ఐ రాథోడ్ సంతోష్ డిమాండ్



నవతెలంగాణ-సీటీబ్యూరో

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.....జెఎన్‌టీయూహెచ్ కూకట్‌పల్లి, సిరిసిల్ల ,సుల్తాన్ పూర్ పరిధిలోని కళాశాలలో చదువుతున్న ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం నుంచి రెండవ సంవత్సరంలోకి వచ్చిన విద్యార్థులు (ఆర్ 22) రెండవ సంవత్సరం నుంచి మూడవ సంవత్సరంలోకి వచ్చిన విద్యార్థులు(ఆర్ 18) లను సరైన పద్ధతిలో వాల్యుయేషన్ చేయకుండా సున్నా మార్కులు వేసి ఫెయిల్ చేశారని, అసలు చదవని విద్యార్థులు ఎక్కువ మార్కులు పొందారని ర్యాంకులు పొందిన వారు జీరో మార్కులతో ఫెయిల్ అయ్యారు అని అన్నారు. ఇది ఈ సంవత్సరం మాత్రమే కాదు, గతంలో కూడా సరైన పద్ధతిలో వాల్యుయేషన్ చేయకుండా విద్యార్థులను ఫెయిల్ చేసి క్రెడిట్స్ లేవనే పేరుతో డిటైన్ చేశారని అన్నారు. ఇప్పుడు 60 స్కోర్ చేయలేదనే పేరుతో డిటైన్ చేయడం వల్లన విద్యార్థులు 2 సంవత్సరాలు చదువు దూరం అవుతారు. యూనివర్శిటీ అడ్మినిస్ట్రేషన్ విద్యార్థులు భవిష్యత్ గురించి కాకుండా, అందరిని ఫెయిల్ చేసి ఫీజులతో లాభాలు తీసుకుని గడించాలని చూస్తున్నారని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ అభిప్రాయపడుతుంది. సిరిసిల్ల జెఎన్‌టీయూహెచ్‌లో గత సంవత్సర కాలంగా కనీసం టెక్స్ బుక్స్ లేకుండా, ల్యాబ్స్ నిర్వహించకుండా 2-1/2-2 సెమిస్టర్ నిర్వహించారు. ఇక్కడ ఈ సంవత్సరం అడ్మిషన్లు కూడా లేకుండా ఇప్పుడు డిటైన్ అంటే విద్యార్థుల భవిష్యత్ నష్టపోతారని తెలిపారు. యూనివర్శిటీ ప్రతిసారి తమ ఇష్టానుసారంగా నిర్ణయాలు చేస్తూ విద్యార్థులను రోడ్డున పడేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే విద్యార్థులు తమ చదువులు నష్టపోకుండా ప్రమోట్ చేసి న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది.

ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

- సురభి రవీందర్ రావు

నవతెలంగాణ - కూకట్ పల్లి



ఓటు మన జన్మ హక్కు ఓటు హక్కు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని శేరిలింగంపల్లి బీజేపీ నాయకుడు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి రవీందర్ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఓటు అనేది మీ చేతిలో వజ్రాయుధం లాంటిదని, మన భవిష్యత్తు నిర్ణయించేది ఓటు అని, ఓటు వేసేందుకు ఎవరు అలసత్వం వహించకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని , ముఖ్యంగా నూతనంగా ఓటు హక్కు పొందిన యువత వేసే మొదటి ఓటు ను మీ భవిష్యత్తు నీ నిర్ణయించేది ఓటు కాబట్టి మీకు నచ్చిన నాయకుణ్ణి ఎన్నుకోవడం మీ ప్రథమ కర్తవ్యం అని, గేటెడ్ కమ్యూనిటీస్, కాలనీలో ఓటింగ్ శాతం తక్కువగా ఉంటుందని ఒక అభిప్రాయం ఉందని ప్రతి ఒక్కరూ ఓటు హక్కు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు కొనసాగే పోలింగ్‌లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును విస్మరించకుండా వినియోగించుకోవాలన్నారు.

నియోజకవర్గానికి 2 బ్యాలట్ యూనిట్లు, 35 కంట్రోల్ యూనిట్లు..

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రిజర్వ్‌లో ఉన్న 2 బ్యాలట్ యూనిట్లు, 35 కంట్రోల్ యూనిట్ల సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ కట్టు దిట్టంగా పూర్తి చేశామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ వెల్లడించారు. దానికి తగ్గట్టుగానే నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న అన్ని పోలింగ్ కేంద్రాలలో పకడ్బందీ భద్రతతో కూడిన చర్యలు అమలు అవుతాయని తెలియజేశారు. నవంబర్ 30 వ తేదీ ఉదయం 7 గంటల నుండి సాయంత్రం ,5 గంటల వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని తప్పనిసరిగా ప్రతి ఓటరు, ఓటును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.



ప్రజలు ఆసక్తితో ఓటు హక్కు వినియోగించుకునేలా ఎన్నికల అధికారు లు ఏర్పాట్లు చేశారు. కుల్కచర్ల మండల కేంద్రంలో పోలింగ్ కేంద్రాన్ని తోరణాలతో ముస్తాబు చేశారు.

నవతెలంగాణ-కుల్కచర్ల

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
6
గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

నేడు ఎన్నికలు

- అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి
- గ్రామాలకు ఈవీఎంలతో బయలు దేరిన ఎన్నికల సిబ్బంది
- తాండూరులో 269 పోలింగ్ కేంద్రాలు
- 54క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తింపు
- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- ఎన్నికలకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేసిన పోలీసులు



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిపేందుకు అధికారులు అన్ని రకాలుగా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. నియోజకవర్గంలో 54 పోలింగ్ కేంద్రాలను క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు గుర్తించి అక్కడ గట్టి పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. తాండూరులో ఎన్నికల కోసం ఆర్టీసీ బస్సులు ఉపయోగించుకున్నారు. బస్సుల్లో ఎన్నికల సిబ్బందితో పాటు ఎన్నికల ఈవీఎం, సీవీ, బీయూ, వీవీప్యాట్‌లను తరలించేందుకు 23 రూట్లల్లో బస్సులను వినియోగిస్తున్నారు. పట్టణ కేంద్రంలోని సెయింట్ మార్క్స్ పాఠశాల ఆవరణలో తాండూరు నియోజకవర్గ అధికారి ఎన్నికల సిబ్బందికి ఈవీఎంలను అందజేశారు. ఎన్నికల కోసం నియోజకవర్గంలో వివిధ శాఖల అధికారులు ఎన్నికల్లో పాల్గొంటున్నారు. బుధవారం మధ్యాహ్నం నుండి ఈవీఎంలను తీసుకుని వారికి కేటాయించిన గ్రామాలకు ఎన్నికల సిబ్బంది బయలు దేరారు. తాండూరు నియోజ



కవర్గంలో మొత్తం ఓటర్లు 2 లక్షల 28515 మంది ఓటర్లున్నారు. అందులో స్త్రీలు 1 లక్షా 17 వేల 259 ఓట్లున్నాయి. పురుషులు 1 లక్షా 11 వేల 246 ఓట్లున్నాయి. తాండూరులో స్త్రీ ఓట్లే అధికంగా ఉన్నాయి. ఈసారి పోలింగ్ శాతం పెరిగే అవకాశాలున్నాయి. ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా పోలీసులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. తాండూరు నియోజకవర్గంలో సుమారు 500 మంది పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. నేడు ఉదయం 7 గంటలనుండి





అసెంబ్లీఎన్నికలకు పకడ్బందీగా పోలీసు బందోబస్తు

- పోలింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు
- సమస్యాత్మక ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ
- తాండూరు డీఎస్పీశేఖర్ గౌడ్



నవతెలంగాణ-తాండూరు

తాండూరు నియోజ కవర్గంలో జరిగే అసెంబ్లీ ఎన్నిక లకు భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింద ని తాండూరు డీఎస్పీ శేఖర్ గౌడ్ అన్నారు. ఎన్నికల సందర్భంగా ఆయన నవతెలంగాణ ప్రతినిధితో మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేం దుకు పకడ్బందీ బందోబస్తు నిర్వహిస్తున్నట్లు డీఎస్పీ శేఖర్ గౌడ్ తెలిపారు. ఎన్నికల పోలింగ్ వద్ద ఎలాంటి ఆవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా అవసరమైన ఏర్పాట్లు ఏర్పాటు చేశారన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశాం న్నారు. స్టాటికల్ సర్వేలైన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, ఆర్మీ ఫోర్స్ ఎన్నికల్లో పనిచేస్తారని చెప్పారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. తాండూరు నియోజకవర్గంలోని 54 సమస్యాత్మక పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేశామన్నారు. సీసీ కెమెరాల నిఘా ఉంటుందన్నారు. ఎన్నికలు ప్రశాంతంగా పూర్తయ్యే వరకు పోలీసు సిబ్బంది, ప్రత్యేక బలగాలు విధుల్లో ఉంటాయన్నారు. ఓటర్లు తమ ఓటు హక్కును నిర్భయంగా ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సిబ్బంది

నవతెలంగాణ- కొడంగల్

కొడంగల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉత్కంఠ నెలకొన్న అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నిర్వహించేందుకు అధికార యంత్రంగా అన్ని ఏర్పాట్లను పూర్తి చేసింది. కొడంగల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన డీఆర్సీ కేంద్రం నుంచి ఈవీఎంలు, వీవీ ప్యాట్లు, ఇతర సామాగ్రి తీసుకొని పోలింగ్ అధికారులు పోలీస్ బందోబస్తు నడుమ వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బుధవారం సాయంత్రం చేరుకున్నారు. పోలింగ్ గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనుంది. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ బరిలో నిలిచాయి.

కొడంగల్ నియోజకవర్గంలో పోలింగ్ ప్రదేశాలు

72 కొడంగల్ అసెంబ్లీ నియోజకవర్గం,275 పోలింగ్ కేంద్రాలు, మొత్తం ఓటర్లు 236625 మంది సాధారణ ఓటర్లు, పురుషులు 117303, స్త్రీలు 119310, ఇతరులు 12 మంది, 164 సర్వీస్ ఓటర్లు, 13 మంది అభ్యర్థులు బరిలో, ఎన్నికలలో పాల్గొన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయుటకు నాలుగు కేంద్రాల యందు సదుపాయం కల్పించారు, సెక్టర్ అధికారులుగా 29 మంది నియమితులైనారు. 1300 మంది ప్రెసిడెంట్, అసిస్టెంట్ ప్రెసిడెంట్, అదనపు పోలింగ్ అధికారులను నియమించారు. డిస్ట్రిబ్యూషన్ పంపిణీ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్నికల సామాగ్రి పంపిణీకి 200 మంది సిబ్బంది పాల్గొన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ 6 టీములు, స్టాటిక్ సర్వేలేన్స్ నాలుగు టీములను 24 గంటలు నియోజకవర్గంలో ఏర్పాటు చేశారు. మాడల్ కోడ్ మానిటరింగ్ చేయుటకు ప్రతి మండలంలో ఒక్కొక్క టీను నియోజకవర్గంలో ఏర్పాటు చేశారు. 146 పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశారు. 90 పోలింగ్ కేంద్రాలలో మైక్రో అబ్జర్వర్ నియమించారు. నియోజకవర్గంలో ఎన్నికల సిబ్బందిని తరలించేందుకు 36 బస్సులను ఇతర వాహనాల ద్వారా సౌకర్యం కల్పించి వాహనాల అన్నిటికీ జీపీఎస్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. కోడంగల్ నియోజకవర్గంలో 12 మోడల్ పోలింగ్



కేంద్రాలను ఏర్పాటు చేశారు. 5 మహిళా, 5 మోడల్, ఒకటి యూత్, ఒకటి వికలాంగులు, నియోజకవర్గంలో వికలాంగులైన ఓటర్ల రవాణాకు వీల్ చైర్లను ఏర్పాటు చేశారు. ఐడీని ప్రతి ఓటర్ తమ ఓటర్ ఐడీకార్డు, ఈసీఐ గుర్తించిన ఏదైనా 10 కార్డులతో ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. నియోజకవర్గంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలూ చోటు చేసుకోకుండా పోలీస్ సిబ్బందితోపాటు కేంద్ర బలగాలు బందోబస్తు నిర్వహిస్తున్నాయి. పోలింగ్ కేంద్రానికి ఒక ఎస్సైతో పాటు తొమ్మిది మంది సిబ్బందిని కేటాయించారు. ప్రతి పోలింగ్



కేంద్రంలో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలన్నీటిని కొడంగల్ మండల తహసీల్దార్ కార్యాలయానికి అనుసంధానం చేశారు. ఓటరును ప్రలోభాలకు గురి చేసే ప్రయత్నాలు అడ్డుకట్ట వేసేందుకు నియోజకవర్గంలోని 24 గంటల పాటు తనిఖీలు నిర్వహించనున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

కురుమూర్తి స్వామి సన్నిధిలో అజయ్ కుమార్ యాదవ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ కురుమూర్తి స్వామి వారిని బుధవారం ప్రజా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ చైర్మెన్ డాక్టర్ దాసరి అజయ్ కుమార్ యాదవ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షిం చారు. ఆయన వెంట గోపాల్ యాదవ్, బోయిని మహేష్ యాదవ్, ప్రశాంత్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలి



- యువత తప్పకుండా ఓటింగ్‌లో పాల్గొనాలి
- ఓటింగ్ శాతం పెంచేందుకు ప్రత్యేక కృషి
- డిప్యూటీ డీఈవో, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయాలని, మొదటిసారి ఓటు వచ్చిన యువత తప్పకుండా ఓటింగ్‌లో పాల్గొనాలని హైదరాబాద్ జిల్లా ఉప ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పిలుపునిచ్చారు. బుధవారం అంబర్‌పేట్, మలక్‌పేట్, సికింద్రాబాద్, సనత్ నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, నాంపల్లి, చాంద్రాయణగుట్ట, కార్వాన్ అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన డీఆర్సీలను సందర్శించారు. అనంతరం అక్కడ జరుగుతున్న ఈవీఎంల పంపిణీని పరిశీలించారు. ఈవీఎంల పంపిణీ, రవాణా త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశిలిచ్చారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రీసైడింగ్ అధికారులు, పోలింగ్ అధికారుల హాజరును పరిశీలించి ఎవరైనా రాకపోతే వారి స్థానంలో వేరే వారిని వెంటనే నియమించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.



ఓటింగ్ శాతం పెంచేందుకు చర్యలు

నగర పరిధిలో మొత్తం 4019 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా.. సుమారు 30 వేల మంది అధికారులను నియమించారు. జిల్లాలోని 15 నియోజకవర్గాల్లో ఈవీఎంల పంపిణీతో పాటు పోలింగ్ కేంద్రాలకు చేర్చడం దాదాపు పూర్తిచేశారు. అన్ని పోలింగ్ కేంద్రాలను వెబ్‌కాస్టింగ్‌తో అనుసంధానించారు. గత ఎన్నికల్లో నగరవ్యాప్తంగా 50శాతం లోపే పోలింగ్ నమోదయిందని, ఈసారి పోలింగ్ శాతం పెంచడానికి సోషల్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా, హోర్డింగ్స్ ద్వారా ప్రచారం నిర్వహించామని, ఓటింగ్ శాతం పెంచడానికి అందరూ సహకరించాలని కోరారు. ముఖ్యంగా మనం పండుగలు ఎలా నిర్వహించుకుంటామో అలాగే ఎన్నికల్లోనూ పాల్గొనాలన్నారు. నేడు ఉదయం 5.30గంటలకు మాక్ పోలింగ్ ఉంటుందని, తదుపరి ఉదయం 7గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 5గంటలకు జరుగుతుందన్నారు.కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు, ప్రత్యేక అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, సెక్టోరల్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, అధికారులు పాల్గొన్నారు.

'పోల్ క్యూ రూట్'



- మొదటి సారీగా యాప్‌లతో పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ తెలుసుకోవచ్చు

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లాలో మొట్ట మొదటి సారిగా పోలింగ్ కేంద్రాల వద్ద ఓటు వేసే క్యూ లైన్ వివరాలు తెలుసుకునేందుకు జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ వినూత్న చర్యలు చేపట్టారు. జిల్లాలో ప్రతి ఒక్కరూ ఓటు వేయాలనే ఉద్దేశ్యంతో పోలింగ్ కేంద్రాల వద్ద క్యూ లైన్ తెలుసుకునేందుకు poll Q routeμ యాప్ ద్వారా తెలుసుకోవచ్చు. ఇందులో భాగంగా జీహెచ్ఎంసీ వెబ్ సైట్, మై జీహెచ్ఎంసీ యాప్‌లలో 'పోల్ క్యూ రూట్' యాప్‌ను ఆక్టివేట్ చేశారు. ముందుగా జీహెచ్ఎంసీ వెబ్‌సైట్‌లోకి వెళ్ళిన తర్వాత పోల్ క్యూ లైన్ నీ సెలెక్ట్ చేసుకోవాలి, తర్వాత నియోజక వర్గం పేరు, పోలింగ్ స్టేషన్ పేరు, నమోదు చేసిన తర్వాత పోలింగ్ కేంద్రం ఎక్కడ ఉందో లోకేషన్ చూపిస్తుంది. అక్కడ ఎంతమంది క్యూలో వేచి ఉన్నారో చూపిస్తుంది. అంతేకాకుండా వెయిటింగ్ టైం కూడా చూపిస్తుంది. ఈ క్యూ లైన్ సెక్టర్ ఆఫీసర్ అప్‌డేట్ చేస్తారు.

ప్రతి ఒక్కరు ఓటు వేయాలి:జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

నరగంలో ఓటింగ్ శాతాన్ని పెంచాలని, అందుకు ఓటరు జాబితాలో పేరు ఉన్న ప్రతి ఒక్కరు ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ కోరారు. 'పోల్ క్యూ రూట్' యాప్‌ను ఆక్టివేట్ చేసుకోవాలన్నారు. ఈ యాప్ లో నియోజకవర్గం పేరు, పోలింగ్ స్టేషన్ పేరు నమోదు చేస్తే వివరాలు క్యూ పరిస్థితి తెలుసుకోవచ్చని జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలనే ఉద్దేశ్యంతో ఈ యాప్‌ను రూపొందించామన్నారు.

40 మంది ఇంజనీరింగ్ విద్యార్థినీలకు
స్కాలర్‌షిప్ చెక్కులు అందజేత



నవతెలంగాణ- హైద్రాబద్

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రాయదుర్గం, నాలెడ్జ్ సెంటర్‌లో EPAM, Nirmaan సంస్థల ఆధ్వర్యంలో జరిగిన కార్మక్రమలో 40 మంది ఇంజనీరింగ్ చదువుతున్న పేద విద్యార్థినీలకు ఒక్కొక్కరికి మెంటర్‌తో పోటు రూ. 15500 స్కాలర్‌షిప్ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో EPAM, Nirmaan సంస్థల ప్రతినిధులు శాంతికుమార్ ch. జాన్ P అనురాధ, ch. రామ్ శ్రీనివాస్, లావణ్య, కల్పన సనాతోపాటు తదితరులు పాల్గొన్నారు.

కట్టుదిట్టమైన భద్రత మధ్య ఎన్నికలు నిర్వహిస్తాం



నవతెలంగాణ-జవహర్‌నగర్

అసెంబ్లీ ఎన్నికలను కట్టు దిట్టమైన భద్రత మధ్య నిర్వహిస్తున్నామని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపారు. బుధవారం జవహర్ నగర్ కార్పొరేషన్‌లోని పలు పోలింగ్ కేంద్రాలను సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. కేంద్ర బలగాలు, స్థానిక పోలీసులతో పట్టిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశామని తెలిపారు. జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 38 పోలింగ్ కేంద్రాలు, 13 సమస్యాత్మక ప్రాంతాల్లో సెంట్రల్ ఆర్మీ ఫోర్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు అనీల్‌రెడ్డి, అనీల్‌కుమార్, లక్ష్మణ్, వేణుమాధవ్, పోలీసులు పాల్గొన్నారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తే చర్యలు తీసుకుంటాం



- మేడ్చల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నవనీత

నవతెలంగాణ-శామీర్‌పేట

ఎన్నికల కోడ్ ఉల్లంఘించి ఎవరైనా అక్రమంగా మద్యం నిల్వ ఉంచినా, అమ్మినా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ నవనీత హెచ్చరించారు. మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ అధికారి విజయ్ కుమార్‌గౌడ్ అదేశాల మేరకు మూడుచింతలపల్లి మండలంలోని పలు గ్రామాల్లో నవనీత ఆధ్వర్యంలో అక్రమంగా నిల్వ ఉంచిన మద్యాన్ని సీజ్ చేశారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరి నుంచి 13 లీటర్ల బీర్లు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా గుర్తుతెలియని వ్యక్తుల నుంచి 63.7 లీటర్ల బీర్లు స్వాధీనం చేసున్నామని తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు రాఘవ, యూసుఫ్, సిబ్బంది శవుద్దీన్, చంద్రయ్య, దినకరన్, మన్సూర్, శ్రీశైలం, శ్రీను, పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
గురువారం | నవంబర్ 30, 2023 | www.navatelangana.com

పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు



- పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి
- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్

నవతెలంగాణ-సిటీబ్యూరో

పోలింగ్ కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. పోలింగ్ అధికారులు ఈవీఎం యంత్రాలు, పోలింగ్ మెటీరియల్‌ను చెక్ లిస్ట్ ప్రకారం సరిచూసుకుని, తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లాలని సూచించారు. బుధవారం మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్ కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాల్లోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ పోలింగ్ సిబ్బందికి, అధికారులకు తగు సూచనలు చేశారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల్లో పోలింగ్ సిబ్బందికి పోలింగ్ సామాగ్రి పంపిణీ చేసే సమయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన ఈవీఎం యంత్రాలను సదరు పోలింగ్ కేంద్రాల సిబ్బందికి అప్పజెప్పాలన్నారు. రిజర్వ్ ఈవీఎం యంత్రాలు, రిజర్వు పోలింగ్ సామాగ్రి సెక్టార్ అధికారుల వద్ద భద్రంగా ఉండాలన్నారు. సెక్టార్ అధికారులు, పోలింగ్ సిబ్బంది ఎన్నికల నియమ, నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లి ప్రతి బస్సుకూ జీపీఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేశామని, తిరిగి రిసిప్షన్ కేంద్రాలకు వచ్చిన తర్వాత క్లోజ్డ్ కంటైనెర్‌ల ద్వారా స్ట్రాంగ్ రూమ్‌లకు జీపీఎస్ ట్రాకింగ్ ద్వారా తరలిస్తామన్నారు. పోలింగ్ సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ తమకు కేటాయించిన కేంద్రాల్లోనే బస చేయాలన్నారు. ఓటు గోప్యతకనుగుణంగా పోలింగ్ కేంద్రంలో కంపార్ట్మెంట్, సిబ్బంది ఏజెంట్లు కూర్చునే విధంగా సిట్టింగ్ ఏర్పాటు చేసుకుని అవసరమైన ఫారాలను సిద్ధం చేసుకుని ఉదయం 5.30 గంటలకు పోలింగ్ ఏజెంట్‌ల సమక్షంలో మాక్ పోలింగ్ నిర్వహించి క్లియర్ చేయాలని సూచించారు,. పోలింగ్ ఓటింగ్ సరళిని వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలిస్తూ ఎలాంటి చిన్న ఘటన దష్టికి వచ్చినా వెంటనే తెలపాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ఓటర్లకు అవసరమైన తాగునీటి, టాయిలెట్ ఇతర వసతులు కల్పించామన్నారు. వికలాంగుల కోసం పోలింగ్ కేంద్రం వద్ద అవసరమైన ర్యాంప్, ట్రై సైకిళ్లు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశామని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు బలగాలను మోహరించామని తెలిపారు. జిల్లాలో అధిక పోలింగ్ శాతం నమోదయ్యే విధంగా విస్తతంగా ఓటు ప్రాముఖ్యతపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహించామని, జిల్లాలో అత్యధిక పోలింగ్ శాతం నమోదవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోంచుకోవాలి

నేడు ఓటర్లు నిర్భయంగా, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా ఓటు వేసేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసిందని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. సాధారణ ఎన్నికలు-2023 ఎన్నికల నియమావళి అమలులో బాగంగా జిల్లా ప్రజలు స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడూ స్వేచ్ఛగా ఓటు వేయాలని, దేశ పౌరులుగా ఎన్నికల్లో ఓటు హక్కుని వినియోగించుకోవడం మన బాధ్యత అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఓటు వివరాలను తెలుసుకోడానికి ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఓటరు ఇన్ ఫర్మేషన్ స్లిప్ ఓటరుకు అవగాహన కల్పించడానికి మాత్రమే పని చేస్తుందని, ఎపిక్ కార్డు కాకుండా 12 రకాల ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి ఓటరు పోలింగ్ కేంద్రానికి తీసుకువెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. ఓటరుగా నమోదైన ప్రతి ఒక్కరూ నైతిక బాధ్యతగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఓటు హక్కు ప్రాధాన్యతపై విస్తతంగా అవగాహన కల్పించామని, ఓటరు కార్డు స్లిప్పులు లేకపోయినా ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదో ఒక దాన్ని వెంట తీసుకెళ్లి ఓటేయాలని కోరారు. పోలింగ్ ఉదయం 7 గంటలకు ప్రారంభమై సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. నిర్ణీత సమయంలో పోలింగ్ కేంద్రానికి చేరుకున్న అందరికీ ఓటు వేసేందుకు అనుమతి ఇస్తామని స్పష్టం చేశారు. పోలింగ్ ముగిసే వరకూ సైలెంట్ పీరియడ్ పాటించాల్సి ఉంటుందని తెలిపారు. జిల్లాలోని మేడ్చల్, మల్కాజిగిరి, కుత్బుల్లాపూర్ కూకట్‌పల్లి, ఉప్పల్ నియోజకవర్గాల పరిధిలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే అవకాశం ఒక్క ఓటుకు మాత్రమే ఉందన్నారు. ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిరంతరం పనిచేసే హెల్ప్ లైన్ 1950 నెంబరు ద్వారా కానీ, షషష.జశీవతీం.వషఱ.స్త్రశీజ.ఱఅ, షషష.ఎవశీవశ్రీవఅస్త్రుఖఱ.అఱష.ఱఅ వెబ్ సైట్ల ద్వారా ఆండ్రాయిడ్ ఫోన్ యూజర్లు గూగుల్ ప్లే స్టోర్ నుంచి, ఐఓఎస్ వినియోగదారులు యాప్ స్టోర్ నుంచి ఓటరు హెల్ప్ లైన్ యాప్‌ను డౌన్ లోడ్ చేసుకుని తమ పోలింగ్ కేంద్రం, బూత్ నెంబర్ తదితర వివరాలు తెలుసుకోవచ్చునని వివరించారు.

పోలింగ్
ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలి







- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి
- సమస్యలుంటే నోడల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి
- మాక్ పోలింగ్ కచ్చితంగా నిర్వహించాలి

నవతెలంగాణ-పరిగి

పోలింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పరిగి మినీ స్టేడియంలో ఏర్పాటుచేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పోలింగ్ విధులను నిర్వహించే అధికారులందరూ సమిష్టిగా పనిచేసి పోలింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పోలింగ్ సామాగ్రిని తీసుకెళ్లిన వెంటనే తమ పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలనూ సమకూర్చుకోవాలని తెలిపారు. ఏవైనా సమస్యలుంటే నోడల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలని సూచించారు. పోలింగ్ రోజున సిబ్బంది ఉదయం 5 గంటలకు కేంద్రాల్లో ఉండాలని తెలిపారు. ఉదయం5-30గంటలకు మాక్ పోలింగ్ కచ్చితంగా నిర్వహించాలని సూచించారు. మాక్ అనంతరం సీఆర్సీ చేసి, వీ ప్యాట్‌ల నుండి స్లిప్పులను తొలగించి మాక్ పోలింగ్ సర్టిఫికేటు రాయాలన్నారు. ఉదయం 7 గంటలకు తప్పనిసరిగా పోలింగ్‌ను మొదలు పెట్టాలని సూచించారు. పోలింగ్ శాతాన్ని 2 గంటలకు ఒకసారి చొప్పున కచ్చితమైన రిపోర్టును ఇవ్వాలని అధికారులకు సూచించారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఏమైనా సమస్యలుంటే సెక్టోరల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించుకోవాలన్నారు. రీపోలింగ్‌కు ఆస్కారం లేకుండా సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. పోలింగ్ ప్రక్రియలు ఏవైనా సందేహాలుంటే ఎన్నికల కమిషన్ ఇచ్చిన హ్యాండ్ బుక్‌ను చదువుకుంటూ పనిచేయాలన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొంటున్న వివిధ శాఖలు కూడా అప్రమత్తంతో విధులు నిర్వర్తించాలన్నారు. కార్యక్రమంలో పరిగి రిటర్నింగ్ అధికారి విజయ కుమారి, డీవైఎస్ఓ హనుమంతరావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులను పిలిచి..వసతులు మరిచి

- ఇబ్రహీంపట్నం పంపిణీ కేంద్రంలో వసతుల లేమీ
- 2వేల మంది ఎన్నికల సిబ్బందికి మూడు బాత్రూములు
- కాలకృత్యాలు తీర్చుకునేందుకు మహిళా ఉద్యోగుల ఇబ్బందులు

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

ఇబ్రహీంపట్నం ఎన్నికల పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రం వద్ద కనీస వసతులు మరిచారు. సుమారు 2000 మంది ఉద్యోగు లకు 3 మరుగుదొడ్లు మాత్రమే ఏర్పాటు చేశారు. వాటిలో రెండు మరుగుదొడ్లు పురుషులకు కేటాయించగా, ఒక్కటి మాత్రమే మహిళలకు కేటాయించారు. మహిళలు ఉద్యోగులు తమ కాలకృత్యాలు తీర్చుకునేందుకు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఎన్నికల అధికారుల నిర్లక్ష్యానికి ఈ ఘటనలు అద్దం పడుతున్నాయి. ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, మంగళపల్లి సమీపంలో ఉన్న సీవీఆర్ ఇంజనీరింగ్ కళాశాల క్రికెట్ మైదానంలో ఏర్పాటు చేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 2000 మందికి పైగా ఉద్యోగులు ఈ ఎన్నికల విధుల్లో పాల్గొననున్నారు. వీరిలో సుమారు 200లకు పైగా పోలీసు సిబ్బంది ఉన్నారు. వీరిలోను మహిళా కానిస్టేబుల్స్ ఉన్నారు. ఇదిలా ఉంటే ఎన్నికల పోలింగ్ నిర్వహణకు సంబంధించిన ఉద్యోగులు 2వేల మందిలో సుమారు 500నుండి 600 మందికి పైగా మహిళా ఉద్యోగులు విధుల్లో ఉన్నారు. కాగా పోలింగ్ సామాగ్రి పంపిణీ కేంద్రానికి వచ్చిన ఉద్యోగులకు ఇక్కడి నుంచి బయలుదేరే వరకు కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత ఎన్నికల నిర్వహకులపై ఉంది. సరైన భోజనం, కాలకృత్యాలు తీర్చుకునేందుకు మరుగుదొడ్ల ఏర్పాటు, విశ్రాంతి తీసుకునేందుకు టెంట్లతో పాటు సామియలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అయితే కనీస వసతులైన మరుగుదొడ్ల ఏర్పాటు విషయంలో ఎన్నికల సిబ్బంది నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారని చెప్పొచ్చు. 2000 మంది వరకు ఉన్న ఉపాధ్యాయులకు కేవలం మూడు మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. వాటిలో రెండు మరుగుదొడ్లు పురుషులకు కేటాయించగా ఒక్క మరుగుదొడ్డి మాత్రమే మహిళా ఉద్యోగులకు కేటాయించారు. వాటిని ఉపయోగించుకునేందుకు స్త్రీ పురుష ఉద్యోగులు ఇద్దరు ఇబ్బందులకు ఎదుర్కొ న్నారు. ప్రధానంగా మహిళా ఉద్యోగులకు కేటాయించిన కేవలం ఒకే ఒక మరుగుదొడ్డిని ఉపయోగించుకోలేక పరిసరాలకు వెళ్లి కాలకృత్యాలు ఉపయోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
HMDA
గురువారం నవంబర్ 30, 2023 www.navatelangana.com

ప్లాటినమ్ లవ్

బ్యాండ్‌లతో ప్రేమ పదిలం

నవతెలంగాణ-శేరిలింగంపల్లి

వివాహం అనేది జీవితంలో మరుపురాని ఘట్టం. వివాహ బంధంతో ఒక్కటయ్యేందుకు యువతీ యువకులు ఉవ్విళ్లురుతుంటారు. ఈ అద్బు తమైన క్షణాలను అపురూపంగా మలు చుకునేందుకు 'పీజీఐ' ప్లాటినం లవ్ బ్యాండ్‌లు సిద్ధంగా ఉన్నాయి. ఈ శీతాకాలం వివాహాల కోసం ప్రత్యేక సేకరణ కలదు. ఈ అద్భుతమైన ప్లాటినమ్ బ్యాండ్‌లతో ఒకరి కి ఒకరు సపోర్ట్‌గా ఉండవచ్చు. జ్ఞాపకాలను పదిలపర్చుకోవచ్చని ప్లాటినం బ్రాండెడ్ నిర్వాహ కులు తెలిపారు. అరుదైన ప్రేమను ప్లాటినమ్‌తో మరింత బలపర్చుకోవచ్చు. నక్షత్రాల నుంచి పుట్టిన ప్లాటినం రెండు బిలియన్ సంవత్సరాల క్రితం ఉల్కా క్రాష్ ద్వారా భూమిపైకి వచ్చింది. ఈ లోహం ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రదేశాలలో మాత్రమే ఉంది.

IN THE COURT OF THE HON'BLE X JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.S.NO. 2694 OF 2021

Between:
HDFC Bank, Rep. by its Authorized Officer, Hyderabad. ...Plaintiff
And
Pramod Kids World And Others ...Defendant

To,
1. Pramod Kids World, Rep by its Proprietor Mr. Mohan Kumar Dhanuka, H. No. 1-7-201, G/1, 2, 3 and 6, Paradise Complex, PG Road, Secunderabad, Hyderabad - 500003.
2. Mr. Mohan Kumar Dhanuka, Plot No. 103, Park View Colony, Old Bowenpally, Secunderabad, Hyderabad - 500001.
3. Mrs. Sakshi Dhanuka, W/o. Mohan Kumar Dhanuka, Plot No. 103, Park View Colony, Old Bowenpally, Secunderabad, Hyderabad - 500001. **...Defendant**

Please take notice that the plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on **13-12-2023.** You are hereby directed to appear before the Hon'ble X Junior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on **13-12-2023** at 10.30 AM, failing which the matter will be decided in your absence.

"By order of the Court"
M.V. Kini & Co.,
Advocates & Solicitors,
Office at H. No. 1-8-308/5/1, No. 301 & 302, 3rd Floor, Patigadda, Begumpet, Hyderabad - 500016.

IN THE COURT OF THE HON'BLE JUDGE, FAMILY COURT-CUM-III ADDL.DISTRICT JUDGEAT NALGONDA
I.A.No. 410 Of 2020 in O.P.No. 260 Of 2011

Between:Mohd. Mazar Ali --Petitioner/Claimant
And
M/s Esbee Holdings(P) Ltd & another --Respondents/Respondents

To
R-1. M/s Esbee Holding(P) Ltd, rep.by Syed Baruddin, Road No.I(Owner of Qualis Car Bearing No.AP-09-AQ-4779)

NOTICE

Take notice the petitioner in the above O.P. filed claim petition for compendent No.1 and theinjuries sustained by the petitioner in a motor accident, and your name has cited as Ressaid matter stands posted on 05-12-2023

Hence you are hereby called upon to appear before the above Hon"ble court on 05-12-2023 by 10:30 a.m, either in person or through a pleader, in case of failing which the matter will be determined in your absence.

// By Order of the Court //
PAJJURI SWAMY GOUD
PAJJURI INDIRA
ADVOCATES
NALGONDA
9290960960

IN THE COURT OF HON'BLE XXIV ADDL. CHIEF JUDGE : C.C.C
AT : HYDERABAD
O.S.No. 527 OF 2023

Between:-
P.Mohan Reddy and Others .....Plaintiffs
AND
The Tahsildar and All Concerned .....Defendants

NOTICE TO ALL CONCERNED (D-2)

The Plaintiffs namely P.Mohan Reddy, P.Srinivas Reddy, P.Janardhan Reddy, P.Sudhakar Reddy, Smt. Mashanthabai, B. Navarathan Reddy and Smt. T.Sulochana Devi filed above suit for declaration of plaintiffs as Legal heirs to the deceased Pothukolu @ Kotha Kapu Bal Reddy who died on 23-12-1971 succeed Schedule of property left behind by him. The Hon'ble Court was pleased to order paper publication to All Concerned-Defendant No.2. If anyone have any objection for the said claim may appear before the above Court on **28-12-2023** at 10:30 hrs along with counter, if any.

SCHEDULE OF PROPERTY

All that two mulgies, one storied, bearing municipal no. 318/7-8-9, in Block No.3 (Old No. C-15-9-313, C-15-9-314, C-15-9-315) situated at Maharajgunj, Opposite to Shankarsher Hotel, Hyderabad Deccan, presently under Nampally Mandal, Hyderabad Dist, and bounded by:
EAST: House of Tadla Shankaraiah
WEST : House of Shyamsunder
NORTH : Open Land
SOUTH : 20 Feet Passage in width

Hence, this notice to All concerned
V. Raghava Reddy
Advocate
Mobile No.9347071007
Counsel for Plaintiffs

IN THE COURT OF THE HON'BLE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-X ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT, AT: L.B.NAGAR
M.V.O.P.NO.183 OF 2023

BETWEEN:
GOLLA SRINIVAS
And others .....PETITIONERS
A N D
EVEREST FLEET PRIVATE LIMITED And others .....RESPONDENTS

To
R-3 A.Suresh, S/o A.Balaiah, Aged about 32 years, Occ: Driver, R/o 2-3-647/B/187/188, New Prem Nagar, Amberpet, Hyderabad – 500 013 (Drver of car bearing No.TS 09 UD 5425)

NOTICE

The Petitioner herein had filed the above petition for compensation under Section 166of the M.V.Act, 1989 and Rule 475/1B of A.P.M.V.Rules, 1989 against the Respondents which includes you. The Hon'ble Court was pleased to order for publication of this notice for your appearancein the above Petition and the matter is posted to **12.12.2023 at 10.30 a.m.** and therefore you may appear before this Hon'ble Court either personally or through your authorized counsel or otherwise the matter will be adjudicated in due process of Law. Hence, this Notice.

[BY ORDER OF THE COURT]
Sd/-
G.RATHNAM REDDY,
Advocate,
11-6-227, Pochamma Bagh, Beside GHMC Office, Saroornagar, Ranga Reddy District
Cell No.9912658614

IN THE COURT OF THE HON'BLE VII ADDL. JUNIOR CIVIL JUDGE, R.R.DISTRICT, AT : HAYATHNAGAR
O.S.No: 546 OF 2020

BETWEEN :-
V. Narsimha Reddy & others .....Plaintiffs
And
Hajara Banu & Others .....Defendants

To.
Defendant No: 6. S.Pandu, S/o.S Venkaiah. Aged about 71 years, Occ. Rtd Employee, R/o. H.No. 11-8, New Gaddiannaram Dilsukhnagar, Hyderabad.
7. Smt.S Bharathi, W/o.S.Sudhakar Reddy, Aged about 63 years. Occ: Business, Ro H.No.16-1-28/36, Opp.S.B.H.Colony. Saidabad, Hyderabad.

The above-mentioned Plaintiff has filed the present suit for Declaration of Registered Documents as null and void and not binding on plaintiffs against the Defendants. As per the orders passed by this Hon'ble court I am issuing this Publication in news paper to the Defendant Nos: 6 & 7, S.Pandu and S. Bharathi in the above Suit. Hence You are hereby required to appear before this Hon'ble court on **07-12-2023 at 10.30A.M.** either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

// By order of the Court //
M/s.P.SRIDHAR
K.LAVANYA
Advocates
11-13-43, Road No 1. Alakapuri Colony, HYDERABAD
Cell 9648944637

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT KUKATPALLY
O.S.No. 894 of 2021

BETWEEN:-
INDIAN OVERSEAS BANK, Hi-tech City Branch .....Plaintiff
AND
M/s Umar Handicrafts & another .....Defendants

N O T I C E

1. M/s Umar Handicrafts, (Defendant No.1) rep. by its Proprietor Ms.Bushra Ali Ansari, W/o Ali Hassan Ansari, aged about 33 years, R/o H.No.3-326, Adityanagar, New Hafizpet, Miyapur, Ranga Reddy District-500049.
2. Ms.Bushra Ali Ansari, W/o Ali Hassan Ansari, (Defendant No.2) Proprietor of M/s Umar Handicrafts, R/o H.No.3-326, Adityanagar, New Hafizpet, Miyapur, Ranga Reddy District-500049.

That the Plaintiff has filed the above Suit for Recovery of money against the above said Defendants. In spite of sending summons several times to you no appearance was made on your behalf. In view of the above the Hon'ble Senior Civil Judge, Ranga Reddy District at Kukatpally on 23-11-2023 was pleased to order substitute service through this Newspaper publication to have proper notice to you.
Further you are informed that the above matter is posted to 27-12-2023. Hence, this notice to you for your appearance either in person or through an Advocate at 10-30 a.m. on **27-12-2023.** In the event of your non-appearance, the matter is likely to be decided ex-parte against you.

(BY COURT ORDER)
Sd/-
C.S.N. RAJU
ADVOCATE
COUNSEL FOR THE PLAINTIFF, 103, NIRVANA APARTMENTS, PAVANI ESTATES COMPLEX, KHAIRATABAD, HYDERABAD.
PH: 040 - 23313927.

IN THE HONOURABLE CORUT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE
AT : ANAKAPALLE
O.S.NO.46 of 2020

Between:
P.Demudu Raju .....Plaintiff
AND
Prakriya constcutions Pvt.Ltd and others ......Respondents

SUMMONS

D2. Potluri Krishna Mohan S/o.late Nagendra Babu, Hurdu, aged 44 Years, Resinding at H.No.4-200/04, Eswari Puri Colony, Sainikpuri Ist Avenue, Secunderbad-94

Please take Summoms That the above suit Posted to be Youers, appearance on Dt:4-12-2023 at about 10:30A.M. before The Honorble Court in person or Through your advocate failling which matter will be decided exparte

A.V.S.PRASAD
ADVOCATE
ANAKAPALLY

SUMMONS FOR THE APPEARANCE OF THE OPPONENT BEFORE THE HON'BLE DY. CHIT REGISTRAR/ ARBITRATOR
AT: SANGAREDDY
(Application for reference of a Dispute to Arbitration)
FILE NO.DR/CF/NO.131 OF 2023

Between:-
Gowri Renuka Chit Funds Pvt. Ltd., Sangareddy. ....Disputant
AND
Mr. Ananthoju Raghavulu and 2 Others .... Opponents

To,
Mr. Ananthoju Raghavulu S/o A.Durgaiah, Occ: Gold Smith Works, Aged about 48 Years, R/o H.No.30-276/13/249, P.B.Nagar, Old Safil Guda, Hyderabad - 500 056. M/s. Gurudatta Jewellery Works, Shop.No.1-5-18, Dhan Bazar, General Bazar, Secunderabad - 500 003. Cell: 9391314706.
Mr. Ausali Pandurangam S/o A.Manaiah, Occ: Police Constable - 1655, Aged about: 56 Years, O/O. The Police Station, Sadashivapet Town and Mandal, Sangareddy District - 502 291. R/o Plot No.98, Ameenpur Post and Mandal, Sangareddy District - 502 032. Cell: 9059064240, 9440848535.
.....Opponent No.1 & 2

WHEREAS GowriRenuka Chit Funds Pvt. Ltd., Sangareddy has instituted a suit against you for recovery of an amount of **Rs.1,05,617/-** towards due of chit installments. You are hereby summoned to appear in the above Chit Registrar in person or by a pleader duly instructed and able to answer all material questions relating the suit on **08/12/2023 (Friday)** by **11:00 AM** and you are directed to appear before the above Chit Registrar.

Take notice that in default of appearance on the day before mentioned the suit will be heard and determined in your absence.

//BY ORDER OF THE
DY. REGISTRAR OF CHITS//
VILAS SHASTRY
ADVOCATE - SANGAREDDY.
Cell: 9849613240

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDEERABAD
IA .NO. 578OF 2023
IN
O.S.No. 1999 OF 2023

Between:-
P.V.S.S.G.Muralidhar Reddy ...Petitioners / Plaintiffs
AND
Michael Joseph ...Respondents /Defendants

To
Michael Joseph, S/o. Chiranjeevi Babji, R/o. H.No. 8-3-231/A/274-275 A, 1st Floor Sri Krishna Nagar, Yousufguda, Hyderabad ...Respondent/Defendant

Please take Notice that, the above said Petitioner/Plaintiff filed the above suit forEviction, Arrears of Rents and Mesne Profits/ Damages in respect of Suit Schedule Property against you and the said IA is coming for your notice and posted on **11-12-2023** for your appearance at 10.30 a.m. on the above said court as such please make it convenient to attend either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

// BY ORDER OF THE COURT //
D.VENKAT REDDY
N. NISHIKANTH VARMA
Advocates.
H.No. 2-2-644/A/1, Street No.14, Bagh Amberpet, Hyderabad-500013
Cell.No. 9550294502, 9398215982

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT AT: HYDEERABAD
O.S.No. 1999 OF 2023

Between:
P.V.S.S.G.Muralidhar Reddy ...Plaintiff
AND
Michael Joseph ...Defendant

To
Michael Joseph, S/o. Chiranjeevi Babji, R/o. H.No. 8-3-231/A/274-275 A, 1st Floor Sri Krishna Nagar, Yousufguda, Hyderabad ...Defendant

Please take Notice that, the above said Plaintiff filed the above suit for Eviction, Arrears of Rents and Mesne Profits/Damages in respect of Suit Schedule Property against you and the said Suit is coming for your notice and posted on **11-12-2023** for your appearance at 10.30 a.m. on the above said court as such please make it convenient to attend either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

// BY ORDER OF THE COURT //
D.VENKAT REDDY
N. NISHIKANTH VARMA
Advocates.
H.No. 2-2-644/A/1, Street No.14, Bagh Amberpet, Hyderabad-500013
Cell.No. 9550294502, 9398215982

IN THE COURT OF THE HON'BLE IV ADDL. SENIOR CIVIL JUDGE R.R. DISTRICT, AT LB NAGAR
I.A.No. 436 OF 2021
IN
O.S.No. 858 OF 2021

Between:-
Smt. Pasumarti Sathya Lakshmi ... Petitioner/Plaintiff
And
Smt. Maddi Bhagyamma & others ...Respondents/Defendants

To
Mr. Gangireddy Shankar Reddy S/o Ram Reddy
Age: 60 years, R/o Plot no. 226, Road No.10A, New Nagole, L.B.Nagar, R.R.District.
...Respondent/Defendant No.5

Please take Notice that, the above said Plaintiff filed the above Suit for Declaration and Perpetual Injunction against the Respondents/Defendants in respect of the Schedule property against you and others and the said IA is coming for your notice and posted on **14-12-2023** for your appearance at 10.30 a.m. on the above said court as such please make it convenient to attend either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

// BY ORDER OF THE COURT //
M/s. A. ANANTHASEN REDDY,
Advocate,
Office at: H.No.2-1-284/B-1, Flat No.104, Kshatriya, Towers, Nallakunta, Hyderabad.
Cell.No.9848594765

IN THE COURT OF THE HON'BLE IV ADDL. SENIOR CIVIL JUDGE R.R.DISTRICT, AT LB NAGAR
I.A.No. 435 OF 2021
IN
O.S.No. 858 OF 2021

Between :-
Smt. Pasumarti Sathya Lakshmi ... Petitioner/Plaintiff
And
Smt. Maddi Bhagyamma & others ...Respondents/Defendants

To
Mr. Gangireddy Shankar Reddy S/o Ram Reddy
Age: 60 years, R/o Plot no. 226, Road No.10A, New Nagole, L.B.Nagar, R.R.District.
...Respondent/Defendant No.5

Please take Notice that, the above said Plaintiff filed the above Suit for Declaration and Perpetual Injunction against the Respondents/Defendants in respect of the Schedule property against you and others and the said IA is coming for your notice and posted on **14-12-2023** for your appearance at 10.30 a.m. on the above said court as such please make it convenient to attend either in person or through an Advocate, failing which, the matter will be decided Ex-parte.

// BY ORDER OF THE COURT //
M/s. A. ANANTHASENREDDY,
Advocate,
Office at: H.No.2-1-284/B-1, Flat No.104, Kshatriya, Towers, Nallakunta, Hyderabad.
Cell.No.9848594765

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

- అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి



నవతెలంగాణ - చైతన్యపురి

18 ఏండ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలంగాణ జన జాగృతి ఫోరం అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి అన్నారు. ఈ మేర కు బుధవారం ఆమె చైతన్యపురిలో మాట్లాడుతూ తెలంగాణలో నేడు (గురు వారం) జరిగే ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోకుంటే ఐదేళ్ల నరకప్రాయంగా ఉంటుందన్నారు. కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువత ఆలోచించి అభివృద్ధి చేసే వారికి ఓటు వేయాలని కోరారు. యువతతోనే రాజకీయాల్లో మార్పు వస్తుందని అన్నారు. సమర్థులను గెలిపిస్తేనే అభివృద్ధి, సంక్షేమం కొనసాగుతుందన్నారు. ప్రలోభాలకు లొంగకుండా ఓటును స్వచ్ఛందంగా వేయాలని సూచించారు.

ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్



నవతెలంగాణ - ఎల్బీనగర్

మలక్‌పేట్‌లో ఈసారి అత్యధిక శాతం ఓటింగ్ కావాలని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కను వినియోగించుకోవాలని మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఓటు అనేది ప్రతి ఒక్కరీ హక్కు అని, ఐదేళ్లకు ఒక సారి ఓటు అనే ఆయుధాన్ని ఉపయోగించి, మన ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే వారిని ఎంచుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ఓటుకు ఉన్న ప్రాధాన్యత మరే దానికి లేదన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు. దయచేసి ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకొని..ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అక్బర్ కోరారు.

మల్ రెడ్డి రంగారెడ్డిని ఆశీర్వదించండి

యంజాల పరమేశ్వరి



నవతెలంగాణ- అబ్దుల్లాపూర్‌మెట్

అభివృద్ధి ప్రదాత మల్ రెడ్డి రంగారెడ్డిని ఆశీర్వదించి..హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని పెద్ద అంబర్‌పేట మున్సిపల్ మహిళా అధ్యక్షురాలు యంజాల పరమేశ్వరి సంజీవ అన్నారు. ఈ మేరకు బుధవారం పెద్ద అంబర్ పేటలో ఆమె మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం నియోజక వర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీని ఆదరించాలన్నారు. గడిచిన 10 ఏండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం సాధించిన అభివృద్ధి శూన్యమన్నారు. మల్ రెడ్డి రంగారెడ్డికి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించినట్లు అయితే ఇబ్రహీంపట్నం నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యమన్నారు. బీఆర్ఎస్ పాలనపై విసుకుచెందిన ప్రజలు కాంగ్రెస్‌ను కోరుకుంటున్నారన్నారు.

సామాజిక కార్యకర్తగా షేక్ సలేహ బావాజీర్

నవతెలంగాణ - సంతోష్ నగర్

అంతర్జాతీయ మానవ హక్కులు, సామా జిక న్యాయం సంస్థ హైదరాబాద్ జిల్లా సామాజిక కార్యకర్తగా షేక్ సలేహ బావాజీర్ ఎన్నికయ్యారు. యాకుత్ పురా నియోజకవర్గం మొగల్ పురా డివిజన్ పరిధిలోని అంతర్జాతీయ ఫౌండర్ అధ్యక్షులు నిరాజ్ సింగ్ ఆదేశం మేరకు తెలంగాణ రాష్ట్ర అధ్య క్షుడు మొహమ్మద్ బషారత్ అల్లాహ్ ఐడి కార్డ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా షేక్ సలేహ బావాజీర్ మాట్లాడుతూ సమాజ సేవలో ముందు ఉంటానని అన్నారు. అనంతరం అధ్యక్షులు, అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర సంఘం ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.



ఎన్నికల పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

- ఎంపీవో తేజ్ సింగ్



నవతెలంగాణ-మంచాల

మండలంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు పూర్తైనట్టు ఓటర్లు తమ ఓట్లను నిర్భయంగా వినియోగించుకోవాలనీ ఎంపీవో తేజ్ సింగ్ తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా మండలంలో మొత్తం 45 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రజలు ఓటు వేయడానికి పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలు తమ ఓట్లను నిర్భయంగా వినియోగించుకోవాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్
HMDA

గురువారం | నవంబర్ 30 2023 | www.navatelangana.com

పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

- నేడు ఉదయం 7 గంటల నుంచి 5 వరకు ఓటు వేసే అవకాశం
- నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 5,46,577
- మహేశ్వరం నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ బూతులు 511
- పోలింగ్ కేంద్రాలకు పంపిన ఈవీఎంలు 542
- ఎన్నికల అధికారి సూరజ్ కుమార్





నవతెలంగాణ-కందుకూరు

నేడు పోలింగ్ ఉండటంతో ఎన్నికల అధికారులు ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేసినట్టు మహేశ్వరం నియోజకవర్గం ఎన్నికల అధికారి సూరజ్ కుమార్ తెలిపారు. పోలింగ్ ప్రక్రియ గురువారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభమవుతుందని, అన్ని పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని, పూర్తి స్థాయిలో ఎన్నికల సామాగ్రితో పంపించినట్టు తెలిపారు. బుధ వారం ఈ సందర్భంగా విలేకర్లతో ఆయన మాట్లా డుతూ ఈ నెల 30న ఓటింగు, డిసెంబర్ 3న కౌం టింగ్ జరుగుతోందన్నారు. ఇబ్రహీంపట్నం నియోజక వర్గం సీవీఆర్ ఇంజినీరింగ్ కళాశాలల్లో కౌంటింగ్ ఉంటుందన్నారు. ఓటింగ్ అనంతరం ఈవీఎంలను ఇక్కడ భద్రపరచడం జరుగుతుందన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో మొత్తం పోలింగ్ బూతులు 511 ఉన్నాయన్నారు. ఈవీఎంలు 542 పోలింగ్ కేంద్రాలకు పంపించినట్టు తెలిపారు. 3,300 మంది ఎన్నికల సిబ్బందిని కేటాయించినట్టు తెలిపారు. నియోజక వర్గం లో మొత్తం ఓటర్లు 5,46,577 ఉండగా అందులో పురుషులు 2,81,203, మహిళలు 2,65,307 ఓటర్లు ఉన్నారన్నారు. సరూర్ నగర్ మండలంలో 1,25,788, బాలాపూర్ మండలంలో 3,03,804, మహేశ్వరం మండలంలో 65,945, కందుకూరు మండలంలో 51,040 ఓటర్లు ఉన్నారు. పోలింగ్ బూతులు సరూర్‌నగర్‌లో 133, బాలాపూర్ మండలంలో 245, మహేశ్వరం మండలంలో 72, కందుకూరు మండలంలో 61, పోలింగ్ బూతులు ఉన్నాయి. ఇబ్రహీంపట్నం పటేల్ గూడలో మహేశ్వరం నియోజకవర్గం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, కల్వకుర్తి నియోజకవర్గం ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు.



షార్ట్ సర్క్యూట్‌తో కిరాణా షాపు దగ్ధం

- బాధితునికి రెండు లక్షల ఆస్తి నష్టం
- ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధితులు, స్థానికుల విజ్ఞప్తి

నవతెలంగాణ-మాడ్గుల

షార్ట్ సర్క్యూట్ కారణంగా కిరాణా దుకాణం కాలి బూడిదైన ఘటన మండల పరిధిలోని నాగిళ్ల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వడ్డేమోని కుమార్ 12 ఏండ్లుగా గ్రామంలో కిరాణా దుకాణం నిర్వహిస్తున్నాడు. బుధవారం సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో మూసి ఉన్న షాపుల్లో నుంచి పొగ రావడంతో గమనించిన స్థానికులు షాపు నిర్వాహకుడు కుమార్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న బాధితుడు షాపు తెరిచి చూడగా షాపు లోపల ఉన్న అన్ని సమాన్ తో పాటు ఫ్రిడ్జ్, కౌంటర్ మొత్తం కాలి బూడిదైపోయాయి. వెంటనే విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించడంతో అక్కడికి చేరుకున్న వారు కరెంటు మీటర్ నుంచి వైర్లను తొలగించి మంటలను ఆర్పేశారు. షాపులో ఉన్న రూ.20 వేల నగదుతో పాటు కిరాణా సామాను అంతా, ఫ్రిడ్జ్ మొత్తం కాలిపోయి రెండు లక్షల నష్టం వాటిల్లునట్టు వారు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన కుమార్ 12 ఏండ్లుగా కిరాణా షాపుతో జీవనోపాధి పొందుతూ కుటుంబాన్ని పోషించుకుంటున్నారని షాపు మొత్తం కాలిపోవడంతో ఎలా బతకాలి అంటూ రోధించారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని బాధితుడు కుమార్‌తో పాటు గ్రామస్తులు కోరారు.



చేవెళ్ల అసెంబ్లీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ-చేవెళ్ల

చేవెళ్ల అసెంబ్లీ సమరానికి అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లోని అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన్నట్టు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎన్నికల సామాగ్రితో నిర్ణీత పోలింగ్ కేంద్రాలకు అధికారులు, సిబ్బంది బుధవారం బయలు దేరారు. ఎన్నికలకు సంబంధించి చేవెళ్ల మండల కేంద్రంలోని ఫారా ఇంజినీరింగ్ కళాశాలలో ఈవీఎం బాక్సులు, ఇతర పోలింగ్ సామాగ్రిని సిబ్బందికి అందజేశారు. చేవెళ్ల రిటర్నింగ్ అధికారి సాయిరాం ఆధ్వర్యంలో పోలింగ్ సిబ్బందికి కేటాయించడానికి ఇచ్చిన బ్యాలెట్ పత్రాలను సరిచూసి వారికి అందజేశారు. పోలింగ్ సామగ్రి సక్రమంగా ఉందా లేదా అని పరిశీలించుకుని అంతా కలిసి బస్సులో ఆయా పోలింగ్ కేంద్రాలకు వెళ్లేందుకు పోలింగ్ సిబ్బంది సిద్ధమై, బస్సులో పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లారు. పోలింగ్ ప్రక్రియ గురువారం ఉదయం ఏడు గంటలకు ప్రారంభమవుతుందని, అన్ని పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని పూర్తి స్థాయిలో ఎన్నికల సామాగ్రితో తరలించినట్టు తెలిపారు.

అసెంబ్లీ ఎన్నికలకు గట్టి బందోబస్తు

అసెంబ్లీ ఎన్నికలు సక్రమంగా నిర్వహణకు పోలీసు బలగాలను సిద్ధం చేసినట్టు చేవెళ్ల ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తెలిపారు. గ్రామాల్లో అసెంబ్లీ ఎన్నికలకు పకడ్బందీగా గట్టి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు. అసెంబ్లీ ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతవరణంలో జరిగేలా పకడ్బందీ భద్రత ఏర్పాటు చేస్తునట్టు వివరించారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేందుకు అవసరమైన భద్రత కల్పిస్తున్నట్టు తెలిపారు. ఎన్నికల నియమావలికి విరుద్ధంగా వ్యవహరించే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. మద్యం డబ్బు పంపిణీలకు పాల్పడితే కేసులు నమోదు చేస్తామన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై ఫిర్యాదుల అందితే సందర్శించి కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 2,62,005, పురుషులు :1,32,631, స్త్రీలు 1,29,370, ఇతరులు :04, సర్వీస్ ఓటర్స్ :74, మొత్తం పోలింగ్ కేంద్రాలు :298, సీసీ కెమెరాలు ఔట్ సైడ్ :178, సీసీ కెమెరాలు ఇన్ సైడ్ :81, లొకేషన్లు :172, వీ వీ ఫ్యాట్లు :417, బీయూ :372, సీ యూ :372, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ :చేవెళ్ల,

రిసివింగ్ సెంటర్ : లార్డ్స్ ఇంజినీరింగ్ కాలేజీ, రాజేంద్రనగర్, గతంలో 2018 పోలింగ్ పర్సెంటేజ్ : 78.69 నమోదయింది.











విజ్ఞులైన ఎల్.బి. నగర్ నియోజకవర్గ ప్రజానీకానికి విన్నపం.
మీరు ఓటు వేసే ఆ క్షణం మనసా ! వాచా!! కర్మణా!!! ఆలోచించండి...



శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారు
ఎమ్మెల్యే ఎల్.బి.నగర్ నియోజకవర్గం

ఎల్బీనగర్‌లో అభివృద్ధి జరిగిందా ? లేదా ? గతంలో జరిగిన అభివృద్ధి ఎంత ? ఇప్పుడు జరిగిన అభివృద్ధి ఎంత ? భవిష్యత్తులో జరగబోయే అభివృద్ధి ఎంత ?

ఎల్బీనగర్ నియోజకవర్గంలో గత 5 ఏండ్లలో తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, ఫ్లై ఓవర్లు, మౌలిక వసతులలో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయి. మౌలిక వసతులు సమస్యను అధిగమించాం. 2014 ముందు ఇండ్లలో ఇన్వర్టర్లు ఉండేవి. సి.ఎం. కేసిఆర్ గారి ముందు చూపు వల్ల నేడు ఇన్వర్టర్ల బాధ తెలంగాణ ప్రజలకు తప్పింది.

అయితే భవిష్యత్తులో పెరిగే జనాభాకనుగుణంగా, ఈతరం, రాబోయే తరం కోసం చేయాల్సిన పనులు ఇంకా ఉన్నాయి. అవి...

ఎల్బీనగర్‌లోని అన్ని కాలనీలలో మౌలిక సదుపాయాలు మరిన్ని కల్పించాలి. వీటితో పాటు వాటర్, డ్రైనేజీ, రోడ్డు, వీధిదీపాలు, కమ్యునిటీ హాళ్లు, ప్లే గ్రౌండ్స్ ఇంకా నిర్మించాలి. ఎల్బీనగర్‌కు ముఖ్యంగా ట్రాఫిక్ రద్దీ తగ్గింపునకు ఫ్లైఓవర్ల నిర్మాణం, చెరువులలో కాలుష్య నివారణ, బడుల్లో మరిన్ని వసతులు, కాలనీలలో బస్తీ దవాఖానాలు, యు.పి.హెచ్.సి.లు ఏర్పాటు చేయాలి.

-: ట్రాఫిక్ :- రాబోయే రోజుల్లో ఎల్బీనగర్‌కు పెను సవాల్ విసిరేది ట్రాఫిక్ సమస్య. ఇది చాలా తీవ్రమైంది. దీనిని పరిష్కరించకపోతే తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతాయి. దీనిని అధిగమించాలంటే అడపా, దడపా కాకుండా ఇప్పటినుంచే సమగ్రమైన ప్రణాళిక రూపొందించుకోవాలి.

ఎల్బీనగర్‌లో అత్యంత ట్రాఫిక్ ఇబ్బందులున్న ప్రాంతాలివి... ✢ రైతుబజార్ - వనస్థలిపురం డివిజన్ ✢ బిఎన్ రెడ్డి నగర్ సర్కిల్ - వనస్థలిపురం డివిజన్ ✢ తెలంగాణ చౌరస్తా - హస్తినాపురం డివిజన్ ✢ సరూర్ నగర్ పోస్టాఫీస్, సరూర్‌నగర్ డివిజన్ / లింగోజిగూడ ✢ గాంధీబొమ్మ - సరూర్‌నగర్ ✢ ఓమ్నీ హాస్పిటల్ దాటాక కొత్తపేట గ్రామం వెళ్లేదారిలో విపరీతమైన ట్రాఫిక్ ✢ ఆనంద్ నగర్ చౌరస్తా - నాగోల్ డివిజన్ ✢ కామినేని హాస్పిటల్ నుంచి మన్సూరాబాద్ వెళ్లే దారిలో విఠల్ రెడ్డి ఇంటిముందు టీ షేప్‌లో విపరీతమైన ట్రాఫిక్ సమస్య ✢ చంపాపేట్ గ్రామంలో రిజిస్ట్రేషన్ ఆఫీస్ జంక్షన్లో విపరీతమైన ట్రాఫిక్.

ఫ్లై ఓవర్లు అవసరం ఉన్న ప్రాంతాలు... ✢ ఆనంద్‌నగర్ జంక్షన్‌లో ఫ్లై ఓవర్ ✢ హస్తినాపురం జిఎస్ఆర్ ఫంక్షన్ హాల్ దాటిన తర్వాత సాగర్ కాంప్లెక్స్ వరకు ఫ్లైఓవర్ ✢ డి మార్ట్, చంపాపేట్ నుంచి బాంటియా ఫర్నిచర్ షాప్ వరకు, బైరామల్ గూడ. ట్రాఫిక్ సమస్యకు చెక్ పెట్టేందుకు ఈ నిర్ణయాలు తీసుకోవాలి. అయితే ఇవి వారం, పది రోజుల్లో జరగవు. ఈ ఫ్లై ఓవర్లు ఆలోచన చేస్తే అది కట్టి, దాని ఫలం ప్రజలకు అందించాలంటే కనీసం 5 నుంచి 7 సంవత్సరాలు పడుతుంది. ప్రస్తుతం 2023లో మనం ఉన్నాం. ఆలోచన చేసి పెట్టాం, ఆచరణలోకి రావడానికి 2030 అవుతుంది.

లైవ్ సెప్టిక్ ట్యాంకులు మన చెరువులు... చేయాలి చెరువుల సుందరీకరణ ✢ బైరామల్ గూడ బండ్ ఏర్పాటు చేశాం, ✢ సరూర్‌నగర్ చెరువు బండ్ నిర్మాణం జరుగుతుంది, ✢ మన్సూరాబాద్ పెద్ద చెరువును బాగా డెవలప్ చేశాం. కానీ వీటిని మరింత బాగు చేసే ముందు, వీటిలోకి వచ్చే డ్రైనేజీ నీటిని మూసీలోకి మళ్లించాలి. ఇందులో వర్షపు నీరు మాత్రమే వచ్చేలా ప్లాన్ చేయాలి. ఇది చేయడానికి కనీసం 3-5 సంవత్సరాలు పడుతుంది. చెరువులలో నీటిని శుద్ధి చేయడానికి సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ (ఎస్.టీ.పి) పెట్టాలి, అప్పుడు చెరువుల్లోని నీరు శుద్ధి అవుతుంది. అప్పుడుగానీ మన చెరువుల దుస్థితి మారదు.

ఈతరానికి, రాబోయే తరానికి ఈ చర్యలు చాలా అవసరం. అలా నీటిని శుద్ధి చేసి, సుందరీకరణ చేయాల్సిన చెరువులు ఇవి.

✢ సరూర్‌నగర్ చెరువు ✢ మన్సూరాబాద్ పెద్ద చెరువు ✢ మన్సూరాబాద్ చిన్న చెరువు ✢ నాగోల్ చెరువు ✢ బండ్లగూడ చెరువు ✢ కుమ్మరికుంట చెరువు ✢ హయత్‌నగర్ చెరువు ✢ బాతుల చెరువు ✢ ఫతుల్లాగూడ చెరువు. ✢ లక్ష్మీ భవాని నగర్ కాలనీ (హత్తిగూడ) చెరువు. ✢ బైరామల్‌గూడ చెరువు.వీటిల్లోకి మురుగు నీరు రాకుండా చర్యలు తీసుకోవాలి, వీటిలో సీవరేజ్ ప్లాంట్లు పెట్టాలి. వీటికి కనీసం 1000 కోట్ల రూపాయల వ్యయం అవుతుందని అంచనా.

-: స్కూల్స్ :- పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు పెంచాలి. అదనపు తరగతులు, మరుగుదొడ్లు, మంచినీటి సదుపాయాలు కల్పించాలి, టాయిలెట్ల నిర్వహణకు ఒక వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

-: వైద్యం :- ఎల్బీనగర్‌లో బస్తీ దవాఖానాలు ఇంకో ఐదారు ఏర్పాటు చేయాలి. యు.పి.హెచ్.సిలు 2 ప్రాంతల్లో పెట్టాలి. ఆ ప్రాంతాలు...

1. బంజారాబస్తీ దగ్గర - బంజారాబస్తీ, అంబేద్కర్ నగర్, రంగనాయకులు గుట్ట, సుధీర్ కాలనీ, హయత్ నగర్ పాతగ్రామ హరిజన బస్తీవారికి ఉపయోగం ఉంటుంది.
2. ఫతుల్లాగూడలో, దవాఖానా కోసం స్థలం ఇప్పటికే గుర్తించాం, దీనివల్ల ఫతుల్లాగూడ గ్రామం, సర్వే నెంబర్ 58, చుట్టుప్రక్కల పేదలకు ఉపయోగం ఉంటుంది.

సీనియర్ సిటిజన్ భవన నిర్మాణం ఎల్బీనగర్ నియోజకవర్గ సీనియర్ సిటిజన్ల కోసం హయత్‌నగర్‌లో సీనియర్ సిటిజన్ భవన్ కట్టిస్తాం.

కాలుష్య రహిత ఎల్బీనగర్ హరితహారం ద్వారా ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణలో పచ్చదనాన్ని గణనీయంగా పెంచి, కాలుష్యాన్ని తగ్గించారు. ఇదే స్ఫూర్తితో ఎల్బీనగర్‌ను వచ్చే ఐదేళ్లలో కాలుష్యరహితంగా చేయాలన్నదే సంకల్పం కావాలి.

ఎల్బీనగర్‌లో ప్రజల అవస్థలు తగ్గించడానికి, మౌలిక వసతులు కల్పించడానికి ఇవి చేయాలి.

మరి వివిధ పార్టీల నుంచి పోటీచేస్తున్న ప్రస్తుత ఎల్.బి.నగర్ అభ్యర్థులకు ఈ సమస్యలపై అవగాహన ఉందా ? వీటిమీద ఆలోచన చేయగలరా ? పరిష్కారం సూచించగలరా ?

కాబట్టి ఎల్బీనగర్ ప్రజలారా ...అవగాహన లేనివారికి, అనుభవం లేనివారికి అధికారం ఇద్దామా ? ఆగం అవుదామా ?

విజన్ ఉండి, అనుభవం కలిగి, అమలు చేసే చిత్తశుద్ధి ఉన్న నాయకున్ని ఎన్నుకుని, అభివృద్ధి అవుదామా ? మీరే ఆలోచించండి, నిర్ణయం తీసుకోండి, మీ అమూల్యమైన ఓటును సరైన అభ్యర్థికి వేయండి.



భవాని ప్రవీణ్
మాజీ కార్పోరేటర్ గడ్డి అన్నారం డివిజన్

పైన చెప్పిన విషయాలన్నింటి మీద సంపూర్ణమైన విషయ పరిజ్ఞానము మరియు విజ్ఞత కలిగిన మన శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారి వల్లనే సాధ్యం అని ఎల్.బి. నగర్ ఓటర్లతో పాటు నేను కూడా నమ్ముతున్నాను. కాబట్టి ఈ విషయాలన్నింటినీ పరిగణలోనికి తీసుకొని శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి గారి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించగలరు. జై తెలంగాణ ....





అన్నదాతలే నిర్ణేతలు !

న్యూఢిల్లీ : ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ సహా ఐదు రాష్ట్రాల శాసనసభల ఎన్నికల ఫలితాలు డిసెంబర్ 3న వెల్లడవుతాయి. ఛత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ మరోసారి విజయం సాధిస్తుందని, మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్, బీజేపీ మధ్య హోరాహోరీ పోరు సాగినా...అక్కడ కూడా కాంగ్రెస్‌కే కొంత మొగ్గు ఉన్నదని ఒపీనియన్స్ పోల్స్, మీడియా సంస్థలు అంచనా వేస్తున్నాయి. మధ్యప్రదేశ్‌లో బీజేపీ ఎదురు దెబ్బలు తినడానికి అనేక కారణాలు ఉన్నప్పటికీ ప్రధాన కారణం మాత్రం అన్నదాతల ఆగ్రహమే. మధ్యప్రదేశ్‌లో రైతులు అనేక రకాల ఒత్తిడులు, సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఫలితంగా వ్యవసాయ రంగం రానురానూ కుదేలవుతోంది.

ఈ రెండు అంశాలే కీలకం

రైతులు తమ వ్యవసాయోత్పత్తులను విక్రయించడం ద్వారా మంచి ఆదాయం పొందుతున్నారా లేదా అనే విషయాన్ని బట్టి వారి ఆర్థిక స్థితిగతులను అంచనా వేయవచ్చు. వరి, గోధుమ వంటి ముఖ్యమైన పంటలకు కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరలు (ఎంఎస్‌పీ) నిర్ణయిస్తుంది. అయితే ఇవి రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్న ధరల కంటే తక్కువగా ఉంటున్నాయి. ఇక రెండో విషయమేమంటే ప్రభుత్వ సంస్థలు రైతుల నుండి తగినంత పంట ఉత్పత్తులను సేకరిస్తున్నాయా లేదా అనేది. ఎందుకంటే ప్రైవేటు వ్యక్తులు, వ్యాపారులు ఎంఎస్‌పీ కంటే తక్కువకే వాటిని కొనుగోలు చేస్తారు. కాబట్టి ప్రభుత్వం గరిష్ట స్థాయిలో పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తే రైతులు ఆర్థికంగా ప్రయోజనం పొందుతారు.

ఎన్నికలు జరిగిన నాలుగు ప్రధాన రాష్ట్రాల్లో అక్కడి ప్రభుత్వాలు అనుసరించిన సేకరణ విధానాలను పరిశీలించడం అవసరం. ఈ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు నేరుగా సేకరణ కేంద్రాలు ఏర్పాటు చేసి పంట ఉత్పత్తులను కొనుగోలు చేస్తున్నాయి. ఆ విధంగా కొనుగోలు చేసిన ఆహార ధాన్యాలను ప్రజా పంపిణీ వ్యవస్థ కోసం వినియోగిస్తున్నాయి. అల్పాదాయ వర్గాలకు సరఫరా చేయగా మిగిలిన ఆహార ధాన్యాలను ఎఫ్‌సీఐకి అందజేస్తున్నాయి.

మధ్యప్రదేశ్‌లో అలా...

మధ్యప్రదేశ్ విషయానికి వస్తే 2019 -20 వరకూ సగటున సంవత్సరానికి 64-73 లక్షల మెట్రిక్ టన్నుల గోధుమలు సేకరించింది. కోవిడ్ సమయంలో అంటే 2020- 21, 2021-22లో రెండు సంవత్సరాల పాటు సేకరించిన గోధుమలు రెట్టింపై 129 లక్షల మెట్రిక్ టన్నుల కు చేరాయి. ఆ సమయం లో అదో సంచలనం. గోధుమ సేకరణలో పంజాబ్ ను సైతం మధ్యప్రదేశ్ దాటేసింది. అయితే 2022-23లో గోధుమల కొనుగోలు ఒక్కసారిగా 56 లక్షల మెట్రిక్ టన్నులకు పడిపోయింది. గోధుమలను ఎగుమతి చేస్తే లాభదాయక ధరలు పొందవచ్చు నంటూ అటు కేంద్రంలోనూ, ఇటు రాష్ట్రంలోనూ ఉన్న బీజేపీ ప్రభుత్వాలు ఊదరగొట్టాయి. దీంతో ఈ మాటలు నమ్మిన రైతులు ప్రభుత్వ సంస్థలకు గోధుమలను విక్రయించేందుకు సుముఖత చూపలేదు. కానీ జరిగిందేమిటి? కేంద్రం గోధుమ ఎగుమతులపై నిషేధం విధించింది. దీంతో రైతులు లేదా వ్యాపారుల వద్ద నిల్వలు పేరుకుపోయాయి.

2023-24లో గోధుమ సేకరణ కొంత మెరుగుపడి 71 లక్షల మెట్రిక్ టన్నులకు చేరుకుంది. అయినప్పటికీ రెండు సంవత్సరాల క్రితం జరిగిన సేకరణతో పోలిస్తే ఇప్పటికీ 45% తక్కువగానే ఉంది. ఈ పరిణా మాల కారణంగా ప్రభుత్వ పని తీరుపై రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నా రు. మార్కెట్ ధర, ఎంఎస్‌పీ మధ్య వ్యత్యాసానికి పరిహారంగా ప్రభుత్వం ప్రకటించిన పథకాలు, కార్యక్రమాల అమలు కూడా ఆశాజనకంగా లేదు.

ఛత్తీస్‌గఢ్‌లో ఇలా...

అదే సమయంలో మరోవైపు ఛత్తీస్‌గఢ్‌లో ధాన్యం సేకరణ నిలకడగా పెరిగింది. 2018-19లో 58 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా 2022-23లో 88 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ జరిగింది. దీనికితోడు ధాన్యానికి ప్రకటించిన ఎంఎస్‌పీ కంటే క్వింటాలుకు రూ.600 అదనంగా చెల్లించింది. ఇన్‌పుట్ సబ్సిడీగా రైతులకు ఎకరానికి రూ.9,000 అందజేసింది. దీనర్థం రైతుల కష్టాలన్నీ గట్టెక్కాయని కాదు. కానీ వారికి కొంత ఊరట లభించింది. ప్రభుత్వం అనుసరించిన ఈ విధానాల వల్లే రైతన్నలు భూపేష్ బఘేల్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు పలికారని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

రాజస్థాన్‌లో కనిపించిన అసంతృప్తి

ఇక రాజస్థాన్ విషయానికి వస్తే అక్కడ నీటిపారుదల సౌకర్యాలు బాగా మెరుగుపడ్డాయి. ఫలితంగా దిగుబడులు పెరిగాయి. అయినప్పటికీ తక్కువ నీరు అవసరమయ్యే ముతక తృణ ధాన్యాల పంటల సాగు గణనీయంగా ఉంది. కానీ రాష్ట్రంలో జొన్నలు, పెసలు వంటి తృణధాన్యాల సేకరణ చాలా తక్కువగా జరుగుతోంది. కోవిడ్ సమయంలో కొనుగోళ్లు గరిష్ట స్థాయికి చేరినప్పటికీ ఆ తర్వాత పరిస్థితి షరా మామూలుగానే ఉంది. 2023లో గోధుమ సేకరణ జరగనే లేదు. 2023-24లో మాత్రం కేవలం నాలుగు లక్షల మెట్రిక్ టన్నులు సేకరించారు. అశోక్ గెహ్లాట్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల అనేక ఇతర సానుకూలతలు ఉన్నప్పటికీ రైతులు మాత్రం తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. అటు పారిశ్రామిక కార్మికులదీ అదే దారి. రాజస్థాన్‌లో పని పరిస్థితులు దారుణంగా ఉన్నాయి.

వేతనాలు కూడా తక్కువే. రాష్ట్రంలో అంతకుముందున్న బీజేపీ ప్రభుత్వం అమలు చేసిన కార్మిక చట్టాలు గెహ్లాట్ హయాంలో కూడా కొనసాగాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ మధ్య తీవ్ర పోటీ నెలకొని ఉన్నదని వార్తలు వస్తున్నాయి.

సేకరణ బాగానే ఉంది కానీ...

తెలంగాణ విషయానికి వస్తే కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ధాన్యం సేకరణ గణనీయంగా పెరిగింది. 2014-15లో కేవలం 24 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ మాత్రమే జరగ్గా 2022-23 నాటికి 132 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది. ప్రభుత్వం అమలు చేసిన పలు సంక్షేమ పథకాలు, కార్యక్రమాలు కూడా బీఆర్ఎస్‌కు మద్దతుగా నిలిచాయి. అయితే అవినీతి, బంధుప్రీతి, అట్టడుగు వర్గాల పట్ల నిర్లక్ష్యం వంటి అంశాలు ఆ పార్టీ విజయానికి ప్రతిబంధకంగా మారాయి. బీఆర్ఎస్ పాలనలో భూమి లేని పేదలు, కౌలు రైతులు, దళితులు, ఆదివాసీలు నిరాదరణకు గురయ్యారు. ధాన్యం సేకరణ విషయంలో ప్రభుత్వానికి మంచి పేరే వస్తున్నప్పటికీ మిగిలిన అంశాల్లో దాని పనితీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి గూడుకట్టుకుంది.

ఏదేమైనా ఆయా రాష్ట్రాల్లో పార్టీల భవితవ్యాన్ని నిర్ణయించడంలో అన్నదాతలు కీలక పాత్ర పోషించారనే చెప్పాలి. ఎంఎస్‌పీని, ఆహారధాన్యాల సేకరణను పెంచాలని, ఉత్పత్తి ఖర్చును తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని రైతులు చేస్తున్న ఆందోళనలు ప్రజల్లో అవగాహన పెంచాయి. ఇది ఓటింగ్‌లో ప్రతిబింబిస్తుందని అంచనా. రైతు, కార్మిక సంఘాలు మూడు రోజుల పాటు జిల్లా కేంద్రాలు, రాష్ట్రాల రాజధానుల్లో జరిపిన 'మహాపడావ్'లు విజయవంతమయ్యాయి. ప్రజల్లో చైతన్యం కలిగించాయి.

డా ఎం.ఎస్ గోపీనాథ్‌పై ఉపా కేసును ఎత్తివేయాలి : తమ్మినేని

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

భారత్ బచావ్ సంస్థ జాతీయ ఉపాధ్యక్షులు డా ఎం.ఎస్ గోపీనాథ్‌తోపాటు ఆయన సహచరులు రమేష్, ఎల్లయ్యపై రాష్ట్రప్రభుత్వం అక్రమంగా 'ఉపా' కేసు నమోదు చేయడాన్ని సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. తక్షణమే వారిపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేసింది. ఈమేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. బీజేపీ సర్కారుకు ప్రజాస్వామ్య, అభ్యుదయవాదులపై అక్రమ కేసులు పెట్టి, వారిని వేధించడం పరిపాటిగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవల ప్రొఫెసర్ హరగోపాల్‌తోపాటు మరికొందరిపై రాష్ట్ర ప్రభుత్వం ఉపా చట్టం కింద కేసు నమోదు చేయగా, తీవ్ర నిరసనలు పెల్లుబుకడంతో ఎత్తివేస్తున్నట్టు సీఎం కేసీఆర్ ప్రకటించారని గుర్తు చేశారు. భారత్ బచావో అనే జాతీయ సంస్థను గోపీనాథ్ ఏర్పాటు చేసి అప్రజాస్వామిక, నియంతత్వ పార్టీలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారనే దుగ్ధతోనే పేలుడు పదార్థాలు సరఫరా చేసేందుకు రు.10లక్షలు తీసుకున్నారంటూ తప్పుడు ఆరోపణలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది ప్రజాస్వామ్యాన్నీ, పౌరహక్కులను అణచివేయడంలో భాగమేనని వ్యాఖ్యానించారు. తక్షణమే ఉపా చట్టాన్ని ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. ప్రజాస్వామికవాదులంతా ఈ చర్యలను ఖండించాలనీ, పౌరహక్కులను కాపాడుకునేందుకు ముందుకు రావాలని తమ్మినేని పిలుపునిచ్చారు.

కల్వకుర్తిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకుల ఘర్షణ

- ఇద్దరిపై చేయి చేసుకున్న మున్సిపల్ చైర్మెన్
- పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నాకు దిగిన ఆర్యవైశ్య సంఘం నాయకులు



నవతెలంగాణ -కల్వకుర్తి

అసెంబ్లీ ఎన్నికలకు ఒక్క రోజు ముందు కల్వకుర్తిలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య ఘర్షణ చెలరేగింది. పట్టణంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓటర్లకు డబ్బులు పంచుతున్నారన్న సమాచారం మేరకు బీఆర్ఎస్‌కు చెందిన మున్సిపల్ చైర్మెన్ సత్యం అనుచరులతో కలిసి వారి వద్దకు వెళ్లి గొడవపడ్డారు. ఈ క్రమంలో ఇరు గ్రూపుల మధ్య తోపులాట జరిగింది. మున్సిపల్ చైర్మెన్ సత్యం ఆగ్రహంతో ఊగిపోతూ మాజీ వైస్ ఎంపీపీ బొమ్మ ఆంజనేయులు, రమాకాంత్ రెడ్డిపై చెయ్యి చేసుకోవడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు రంగంలోకి దిగి ఇరువురినీ శాంతింపజేసే ప్రయత్నం చేశారు. అకారణంగా మాపై దాడి చేశారంటూ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య సంఘం నాయకులు వ్యాపార సంస్థలను మూసేసి పోలీస్ స్టేషన్ ఎదుట నిరసనకు దిగారు. మున్సిపల్ చైర్మెన్‌పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. డబ్బులు పంచుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో పలువురు కాంగ్రెస్ నాయకులపై కేసు నమోదు చేసినట్టు పోలీసులు ప్రకటించారు.

ఎలక్షన్ ఎఫెక్ట్...

- తలసేమియా రోగులకు రక్తం కొరత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తలసేమియా రోగులు రక్తం కొరతతో ఇబ్బందులు పడుతున్నారు. తలసేమియా వ్యాధిగ్రస్తులు రెగ్యులర్‌గా నిర్దిష్ట సమయంలో రక్తమార్పిడి చేసుకుంటూ జీవితాన్ని కొనసాగించాల్సి ఉంటుంది. రక్తదాతల నుంచి రక్తాన్ని సేకరించి వారికి అందజేసేందుకు తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ (టీఎస్ సీఎస్) కృషి చేస్తున్నది. ఎప్పుడు టీఎస్‌సీఎస్ వద్ద 600 యూనిట్లనుంచి 700 యూనిట్ల వరకు అన్ని బ్లడ్ గ్రూపులకు చెందిన రక్తం నిల్వ ఉంటుంది. రాష్ట్రంలో నెలకొన్న ఎన్నికల సీజన్ కావడంతో రక్తదాతలు ప్రస్తుతం టీఎస్‌సీఎస్ వద్ద కేవలం 100 యూనిట్ల రక్తం మాత్రమే ఉండటం, అందులో కొన్ని బ్లడ్ గ్రూపులకు చెందిన రక్తం అసలే లేకపోవడంతో ఆందోళన నెలకొన్నది. తలసేమియా అనేది ఒక జన్యుపరమైన వ్యాధి. ఈ వ్యాధిగ్రస్తులు మిగిలిన వారి మాదిరిగా సాధారణ జీవితం గడపాలంటే వారికి తరచుగా రక్తమార్పిడి చేయాల్సి ఉంటుంది. ఎన్నికల సీజన్ లో ఆస్పత్రులు, బ్లడ్ బ్యాంకులు రక్తం కొరతను ఎదుర్కొంటున్నాయి. ఈ పరిస్థితిని అధిగమించేందుకు, తలసేమియా రోగులను ఆదుకునేందుకు స్వచ్ఛంద రక్తదాతలు పెద్ద ఎత్తున ముందుకు రావాల్సిన అవసరమున్నది.

ఆరోగ్యంపై ప్రభావం...:డాక్టర్ సుమన్ జైన్

తలసేమియా రోగులకు సకాలంలో రక్తమార్పిడి చేయకపోతే వారి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని తలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ సీఈవో, కార్యదర్శి డాక్టర్ సుమన్ జైన్ తెలిపారు. ఇప్పటికే రక్తం కొరతతో ఉన్న ఇబ్బందికి తోడు ఎన్నికల సీజన్‌లో ఏర్పడిన కొరత సంక్షోభాన్ని తలపించేలా ఉందన్నారు. ఈ పరిస్థితి రోగుల ఆరోగ్యాన్ని మరింత క్షీణింపజేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. రక్తదాతలు ముందుకొచ్చి వారిని ఆదుకోవాలని కోరారు.

సామ్యవాద భావజాలంవైపు నిలబడ్డ చక్రవర్తి

- తంగిరాల ఉద్యోగ విరమణ సభలో నవతెలంగాణ ఎడిటర్ సుధాభాస్కర్
- వేలాది సమీక్షలు రాసిన బహుముఖ ప్రజ్ఞాశాలి : బుక్‌హౌస్ ఎడిటర్ ఆనందాచారి
- నిబద్ధతతో సేవలందించిన తంగిరాల : న్యూస్ ఎడిటర్ రాంపల్లి రమేశ్
- ఘనంగా వీడ్కోలు పలికిన ఉద్యోగులు, సిబ్బంది



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సామ్యవాద భావజాలం వైపు నికరంగా నిలబడ్డ వ్యక్తి తంగిరాల చక్రవర్తి అని నవతెలంగాణ ఎడిటర్ ఆర్.సుధాభాస్కర్ అన్నారు. 'బీ ఏ రోమన్.... వెన్ యూ ఆర్ ఇన్ రోమ్...' అన్నట్టుగా తంగిరాల బయట ప్రపంచంలో గడిపిన జీవితం ఎలా ఉన్నా మార్క్సిస్టు ఆర్గనైజేషన్‌లోకి వచ్చిన తర్వాత నిజమైన మార్క్సిస్టుగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారని తెలిపారు. ప్రజాశక్తి, నవతెలంగాణ సంస్థల్లో సుదీర్ఘకాలం సేవలందించిన ప్రూఫ్ రీడర్ తంగిరాల చక్రవర్తి గురువారం ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఎమ్‌హెచ్ భవన్‌లో నిర్వహించిన వీడ్కోలు సభకు సుధాభాస్కర్ అధ్యక్షత వహించారు. ప్రజాశక్తి, నవతెలంగాణ సంస్థలకు తంగిరాల అందించిన సేవలను ఆయన కొనియాడారు. బుక్‌హౌస్ సంపాదకులు కె.ఆనందాచారి ముఖ్య వక్తగా ప్రసంగిస్తూ... తెలుగు సాహితీ, కళా రంగాల్లో తంగిరాల బహుముఖ ప్రజ్ఞాశాలి అని అన్నారు. 60కి పైగా పుస్తకాలు రాయడంతోపాటు వేలాది పుస్తకాలకు సమీక్షలు రాశారని తెలిపారు. అక్కినేని నాగేశ్వరరావు, మోటూరి హనుమంతరావు, నండూరి ప్రసాదరావు లాంటి నాటితరం ప్రముఖులు, నేతల నుంచి నేటి తరం వరకూ అందరితో మమేకమైన వ్యక్తి చక్రవర్తి అని ప్రశంసించారు. తెలుగు నాటక రంగాన్ని బతికించాలనే లక్ష్యంతో 25 ఏండ్లుగా తన తండ్రి తంగిరాల కృష్ణ ప్రసాద్ పేరిట పురస్కారాలను అందిస్తున్నారని గుర్తు చేశారు. కాలంతో పోటీ పడుతూ దారి తప్పని గొప్ప రచయిత, కళాకారుడు, తంగిరాల తన ఉద్యోగ విరమణ తర్వాత కూడా వివిధ రూపాల్లో కళా, సాహిత్య, రాజకీయ రంగాల్లో సేవలను కొనసాగించాలని ఆకాంక్షించారు. న్యూస్ ఎడిటర్ రాంపల్లి రమేష్ మాట్లాడుతూ దశాబ్ద కాలానికి పైగా ప్రజాశక్తి బుక్ హౌస్, నవతెలంగాణ పత్రికల్లో వివిధ హోదాల్లో నిబద్ధతతో చక్రవర్తి తన సేవలను అందించారని తెలిపారు. ప్రజా నాట్య మండలిలో పని చేస్తున్నప్పటి నుంచి గత 25 ఏండ్లుగా ఆయనతో తనకు అనుబంధముందని గుర్తు చేసుకున్నారు. సాహిత్య కళాకారులతో ఆయనకున్న పరిచయాలు తమకు ఎంతగానో ఉపయోగపడ్డాయని తెలిపారు. ప్రముఖ సాహితీవేత్త శాంతారావు మాట్లాడుతూ తెలుగు సాహితీ, నాటక రంగాలకు ఆయన చేసిన సేవలు మరవలేనివని అన్నారు. తంగిరాల మాట్లాడుతూ తనకు తల్లిదండ్రులు జన్మనిస్తే, జ్ఞానభిక్ష పెట్టింది మాత్రం సీపీఐ(ఎం) అని చెప్పారు. తాను ఉద్యోగ విరమణ చేస్తున్నప్పటికీ చివరి వరకూ తెలంగాణ సాహితి సంస్థ కోసం, పార్టీ కోసం కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో నవతెలంగాణ వెబ్‌సైట్ ఇంచార్జి అనంతోజు మోహన కృష్ణ స్వాగతోపన్యాసం చేయగా, హెచ్‌ఆర్ మేనేజర్ నరేందర్‌రెడ్డి వందన సమర్పణ చేశారు. నవతెలంగాణ స్టేట్ బ్యూరో ఇంచార్జి బివిఎన్ పద్మరాజు, సలీమా తదితరులు తంగిరాలతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో తంగిరాల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పత్రిక ఉద్యోగులు, సిబ్బంది చక్రవర్తికి ఘనంగా వీడ్కోలు పలికారు.

దేశంలో మొట్టమొదటి చూవీ బైట్స్ విడుదల చేసిన ఈనో

నవతెలంగాణ- హైదరాబాద్

ఈనో, హేలియన్ (గతంలో గ్లాక్సో స్మిత్‌క్లైన్ కన్స్యూమర్ హెల్త్‌కేర్) సంస్థకు చెందిన ప్రముఖ డైజెస్టివ్ బ్రాండ్, ఇప్పుడు నమిలేందుకు అనువైన యాంటాసిడ్, ఈనో చూవబుల్ బైట్స్ 1. టాంగీ లెమన్ 2.జెస్టీ ఆరెంజ్ రెండు రుచులలో విడుదల చేస్తునట్లు ప్రకటించింది. ఐదు దశాబ్దాలకు పైగా, ఈనో లక్షలాది మందికి నమ్మకంగ ఎసిడిటీ నుంచి తక్షణ ఉపశమనాన్ని అందిస్తూ వచ్చింది. కొత్త ఈనో చూవబుల్ బైట్స్ అనేది సహజ పదార్థాలను కలిగి ఉంటుంది. ఇందులో 1000 మి.గ్రా ఖటికా చూర్ణ శక్తిని కలిగి ఉండగా, ఇది 1 నిమిషం లోపు ఎసిడిటీపై పని చేస్తుంది. ఈనో చూవీ బైట్స్ కడుపుపై సున్నితంగా ఉంటుంది. దీన్ని 12 ఏళ్ల కన్నా ఎక్కువ వయస్సు పిల్లలు మరియు పెద్దలు తినవచ్చు. ఇది మూడు ఎస్కెయులలో లభిస్తుంది- సింగిల్స్ పిల్లో పౌచ్, 10ల ప్యాక్ మరియు 30ల ప్యాక్ లలో లభ్యం అవుతుంది. ఈనో కొత్త చూవబుల్ ఫార్మాట్ను ప్రారంభించడంపై మార్కెటింగ్ హెడ్ అనురితా చోప్రా మాట్లాడుతూ, డైజెస్టివ్ కేర్లో లెగసీ బ్రాండ్గా, ఈనో తన వినియోగదారుల అవసరాలు మరియు ప్రాధాన్యలను గుర్తిస్తుంది. ఈనో చూవీ బైట్స్ అనేది మరింత అనుకూలమైన ఫార్మాట్లో వినియోగదారుల రోజువారీ శ్రేయస్సును మరియు అభిరుచిని మెరుగుపరిచే ఆవిష్కరణ, మా నిబద్ధతకు నిదర్శనం. మా లక్ష్యం కేవలం తక్షణ ఉపశమనం కలిగించడమే కాకుండా వినియోగానికి మరింత అనుకూలంగా ఈనో ని వినియోగదారుడికి అందించడం. ఈ విప్లవాత్మక విడుదలతో మేము ఆసిడిటీని పరిష్కరించడానికి ప్రత్యేకమైన మరియు ఆనందించే మార్గాన్ని అందిస్తున్నాము. అదే సమయంలో బ్రాండ్ యొక్క నమ్మకం మరియు విశ్వసనీయతను బలోపేతం చేస్తున్నాము అని వివరించారు.

వివాహాల సీజన్‌కు అమేజాన్ వెడ్డింగ్ స్టోర్

నవతెలంగాణ- హైదరాబాద్

వివాహాల సీజన్ ఒక ఆనందకరమైన, ఆకట్టుకునే సమయాన్ని ఆరంభించింది. వివిధ రంగులు, సంస్కారాలు, పండగల సమగ్ర దృశ్యాన్ని అలంకరించింది. రాబోతున్న వెడ్డింగ్ సీజన్ కోసం ప్రసిద్ధి చెందిన గమ్యస్థానం అమేజాన్ ఫ్యాషన్ వారి వెడ్డింగ్ స్టోర్ తో ఈ వేడుక సమయం సారాంశాన్ని అనుసరించండి. మీరే పెండ్లి కుమార్తె అయినా, పెండ్లి కుమార్తె స్నేహితులు, పెండ్లి కుమారుని అక్కచెల్లెళ్లు, లేదా పెండ్లి కుమారుని నాన్న, ఆప్త మిత్రులు, లేదా కజిన్ ఎవరైనా - తాము అందర్నీ కవర్ చేసాము. ఈ వివాహ సీజన్ లో మీరు ఉత్తమంగా కనిపించడాన్ని నిర్ధారించే సరికొత్త స్టైల్స్, ట్రెండ్స్ కూర్చిన ఎంపిక నుండి ఎంచుకోండి.

పెండ్లి కుమార్తెలు అద్భుతమైన, విలక్షణమైన లెహంగాస్,స్టైలిష్, సౌకర్యవంతమైన శాండల్స్, ట్రెండీ బ్యాగ్స్, ఇంకా ఎన్నో వాటిలో నిమగ్నమవచ్చు. తమ రూపాన్ని పూర్తి చేయడానికి పెండ్లి కుమారులు సొగసైన షేర్వాణీస్, సంప్రదాయబద్ధమైన జూతీస్, స్టైలిష్ వాచీలను అన్వేషించవచ్చు. సోచ్, మీనా బజార్, కల్యాణ్ సిల్క్స్, జెనీమ్, వోయల్లా, మైఖేల్ కోర్స్, రీతు కుమార్, గెస్, హుష్ పప్పీస్, ఫాస్లో, ఆల్డో, మోకోబర, బిబా, మాన్యవర్, మోచి, టామి హిల్ ఫిగర్, ఇంకా ఎన్నో వాటి సమగ్రమైన కలక్షన్ సహా 150కి పైగా గౌరవనీయమైన బ్రాండ్స్ నుండి 45,000 సరికొత్త స్టైల్స్ తో వెడ్డింగ్ స్టోర్ మీకు కావలసిన రూపం కోసం సాటిలేని ధరల శ్రేణిని అందిస్తోంది.

అంతర్జాతీయ నాణ్యమైన విద్యకు తోడ్పడుతున్న షిప్టెడ్

నవతెలంగాణ- హైదరాబాద్

నాణ్యమైన అంతర్జాతీయ ఉన్నత విద్యను పొందడంలో లభ్యత, స్థోమత అనేవి భారతీయ విద్యార్థులను వేధిస్తున్న రెండు ప్రధాన సవాళ్లు. విదేశాలలో చదువుకోవాలని కలలు కంటున్న భారతీయ విద్యార్థుల సంఖ్య విపరీతంగా పెరగడంతో, ఇది సరికాని ఎంపికలకు కూడా దారితీస్తుంది. తప్పుడు సమాచారం, మోసపూరిత ఏజెంట్లు విద్యార్థుల కుటుంబ ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం తీసుకురావటంతో పాటుగా వారి భవిష్యత్తు అవకాశాలను సైతం అడ్డుకుంటున్నారు. యూఎస్ కూడా కార్యాలయాలు కలిగిన హైదరాబాద్కు చెందిన సంస్థ గ్రాడ్రైట్, ఈ రంగంలో సమూల మార్పులను తీసుకువస్తుంది. ప్రపంచంలోని మొట్టమొదటి ఎడ్ -ఫిన్ టెక్, ఏఐ-ఆధారిత సాస్ పర్యావరణ వ్యవస్థ అయిన గ్రాడ్రైట్, తమ గ్లోబల్ ఫస్ట్ వ్యాపార నమూనాతో, సంభావ్య విద్యార్థులు, విశ్వవిద్యాలయాలు, రుణ దాతలను సజావుగా ఒక వేదిక పైకి తీసుకువస్తు షిఫ్టెడ్ 2023ని సమర్పిస్తుంది.

ఇది ఉన్నత విద్యలో సంప్రదాయ సరిహద్దులను అధిగమించే ప్రత్యేక సమావేశం. ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమంలో జాన్స్ హాప్కిన్స్ యూనివర్శిటీ, యూనివర్శిటీ ఆఫ్ పెన్సిల్వేనియా, సిటీ యూనివర్శిటీ ఆఫ్ న్యూయార్క్, విల్లమెట్ యూనివర్శిటీ, యూనివర్శిటీ ఆఫ్ మేరీల్యాండ్ కాలేజ్ పార్క్ వంటి యూనివర్శిటీల 30 ప్లస్ డీన్లు, అడ్మిషన్ డైరెక్టర్లు ఒకచోట చేరనున్నారు. ఎంపవర్, ప్రొడిజీ, ఎవన్స్, హెచ్ డీఎఫ్ సీ క్రెడిల, ఐసీఐసీఐ వంటి దేశీయ, అంతర్జాతీయ విద్యా రుణ ప్రదాతల సీఎక్స్ లు, అశోక విశ్వవిద్యాలయం, ఐఐటీ హైదరాబాద్ వంటి ప్రముఖ భారతీయ సంస్థల డీన్లు, వైస్ ఛాన్సలర్లు, ప్రొఫెసర్లు, భారతదేశం, విదేశాల నుండి నిపుణులు, ఆలోచనాపరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొంటారు.

వికలాంగుల పెన్షన్ లబ్దిదారుల సమావేశాలు సక్సెస్

- డాక్టర్ కె.వాసుదేవా రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రవ్యాప్తంగా వికలాంగుల పెన్షన్ లబ్దిదారులతో నిర్వహించిన సమావేశాలు విజయవంతమైనట్టు రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మెన్ డాక్టర్ కె.వాసుదేవ రెడ్డి తెలిపారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వికలాంగుల ఎదుగుదలకు బీఆర్ఎస్ కీలక పాత్ర పోషించిందని తెలిపారు. అక్టోబర్ 19న హైదరాబాద్‌లో ఈ పర్యటన ప్రారంభమైంది. చివరి నాలుగు రోజులు కామారెడ్డి నియోజకవర్గంలో క్లస్టర్ల వారీగా సమావేశాలు నిర్వహించి ముగించారు. బీఆర్ఎస్‌కు అండగా ఉంటామని అనేక కుటుంబాలు చెప్పాయని తెలిపారు.

యూపీలో దారుణం

దళితుడిపై పెత్తందారీ కులాల దుశ్చర్య

బలవంతంగా మూత్రం తాగించిన వైనం

- ఆపై లైంగిక వేధింపుల అభియోగాల కింద కేసు

లక్నో : యూపీలో దళితులకు రక్షణ కరువైంది. బీజేపీ పాలనలో పెత్తందారీ కులాలు రెచ్చిపోతున్నాయి. యోగి సర్కారు కఠినంగా వ్యవహరించకపోవటంతో దళితులపై దాడులు తీవ్రమవుతున్నాయి.దళితుడిపై పెత్తందార్ల దుశ్చర్యకు పాల్పడిన ఘటన యూపీలో మరొకటి చోటు చేసుకున్నది. బాధితుడితో బలవంతంగా మూత్రం తాగించారు. ఇష్టం వచ్చినట్టు కొట్టారు. అంతటితో ఆగకుండా లైంగిక వేధింపుల అభియోగాల కింద సదరు దళిత బాలుడిపై తప్పుడు కేసు నమోదు చేయించారు. జౌన్‌పూర్ జిల్లాలో ఈ అమానవీయ ఘటన చోటు చేసుకున్నది.

బాధితుడు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈనెల 23న దళిత బాలుడిపై ఠాకూర్ సామాజిక వర్గానికి చెందిన తండ్రి, కొడుకులు, కొందరు ఇతర గుర్తు తెలియని వ్యక్తులు ఈ అమానుష ఘటనకు దిగారు. ఆ తర్వాతి రోజు బాధితుడి తండ్రి బ్రిజేశ్ గౌతమ్ ఫిర్యాదు మేరకు సుజంగంజ్ పోలీసు స్టేషన్‌లో నిందితులపై కేసు నమోదైంది. నిందితులు తన కొడుకుపై దాడి చేశారని తన ఫిర్యాదులో బ్రిజేష్ గౌతమ్ ఆరోపించాడు. నిందితులు తన కుమారుడిని కొట్టారనీ, కుల దూషణలతో దుర్భాషలాడా రనీ, గ్లాసులోని మూత్రాన్ని బలవంతంగా తాగించి, ఎడమ కనుబొమ్మను షేవ్ చేశారని గౌతమ్ ఆరోపించారు. దీంతో నిందితులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదైంది.

అయితే, దీంతో ఆగ్రహించిన పెత్తందారీ కులస్థులు.. బాధితుడిపై తప్పుడు కేసు బనాయించారు. తమ కూతురు కాలేజీకి వెళ్తున్న సమయంలో దళిత బాలుడు(బాధితుడు) ఆమెపై అసభ్య పదజాలం ఉపయోగించి, వేధింపులకు గురి చేసేవాడనీ, అందుకే బాలుడిపై దాడికి దిగినట్టు నిందితుల్లో ఒకరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే, ఈ ఆరోపణలను బాధితుడి కుటుంబీకులు తోసిపుచ్చారు. తాము చేసిన పిర్యాదుకు కౌంటర్‌గానే వారు(నిందితులు) తప్పుడు కేసులు బనాయించారని తెలిపారు. ఇరువర్గాల ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేసినట్టు పోలీసు అధికారులు తెలిపారు. కాగా, దళితు బాలుడు గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై దళిత సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. నిందితులైన పెత్తందారీ కులస్థులపై కఠిన చర్యలకు దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

పెరిగిన రైలు ప్రమాదాలు

కిందటేడాదితో పోలిస్తే 2022లో అధికం

- తొమ్మిది మరణాలు..45 మందికి గాయాలు
- రైల్వే సిబ్బంది వైఫల్యంతోనే అధికం

న్యూఢిల్లీ: తమ పాలనలో భారత రైల్వేలో గణనీయ మైన మార్పు తీసుకొచ్చామని మోడీ సర్కారు చెప్పుకుం టున్నది. అయితే, భారత్‌లో చోటు చేసుకుంటున్న రైల్వే ప్రమాదాలు కేంద్రం వాదనలు తప్పు అని రుజువు చేస్తు న్నాయి. భారత్‌లో గతేడాది కంటే ఈ ఏడాది రైల్వే ప్రమా దాలు పెరగటమే ఇందుకు నిదర్శనం. ఈ విషయాన్ని ఒక ఆంగ్ల వార్త పత్రిక తన కథనంలో వివరించింది.ఆంగ్ల వార్తపత్రిక కథనాల ప్రకారం.. గతేడాది కంటే ఈ ఏడాది భారత్‌లో రైలు ప్రమాదాలు పెరిగాయి. ఈ ప్రమాదాలు ప్రాణనష్టం, గాయాలు, రైల్వే ఆస్తి నష్టం, రైలు ట్రాఫిక్‌కు అంతరాయం వంటి తీవ్రమైన పరిణామా లతో కూడిన సంఘటనలు. అధికారిక సమాచారం ప్రకారం.. 2021-22లో రైలు ప్రమాదాల్లో తొమ్మిది మంది మరణించారు. 45 మంది గాయపడ్డారు. 2020 -21లో ఎటువంటి ప్రాణ నష్టం లేదా గాయాలు సంభ వించలేదు. 2021-22లో 35 రైలు ప్రమాదాలు జరి గాయి. 2020-21లో 21గా ఉన్నాయి. వీటిలో 26 పట్టాలు తప్పడం (2020-21లో 16), రెండు ప్రమా దాలు (2020-21లో ఒకటి), నాలుగు అగ్ని ప్రమా దాలు (2020-21లో మూడు) జరిగాయి. సంఘటనలకు గల కారణాలు చూస్తే.. రైల్వే సిబ్బంది వైఫల్యం 20 ప్రమాదాలకు దారితీసింది. పట్టాలు తప్పినవి 2021-22లో పెరిగాయి. 2020-21లో ఇలాంటి పదహారు కేసులు నమోదయ్యాయి. 2021-22లో పరికరాలు విఫలమైన నాలుగు కేసులు కూడా నమోదయ్యాయి. అంతకు ముందు సంవత్సరం ఇలా ఏదీ లేదు. భారతీయ రైల్వే చట్టంలోని సెక్షన్ 124 ప్రకారం ప్రయాణికులు మరణించినందుకు లేదా గాయపడినందుకు రైల్వే రూ. 85.88 కోట్లను పరిహారంగా చెల్లించింది. 2020-21లో చెల్లించిన రూ. 104.38 కోట్ల కంటే ఇది తక్కువ. 2017 నుంచి 2021 మధ్య రైల్వే ప్రమాదాల గురించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విశ్లేషణ ప్రకారం 2017 ప్రమాదాలు ఉన్నాయి. వీటిలో పట్టాలు తప్పినవి 1392 ప్రమాదాలు (69 శాతం). 'మానవ తప్పిదం' కంటే సంస్థాగత సమస్యలే ఈ సంఘటనలకు కారణమవుతున్నాయని వివరించింది. "భారత రైల్వే నిర్వహణ కార్యకలాపాలను వర్క్ ఫోర్స్‌లోని ఖాళీలతో, నామమాత్రపు అవుట్‌సోర్సింగ్‌తో నిర్వహించింది. భద్రతా కేటగిరీలో తగిన సిబ్బందిని నియమించేందుకు అవసర మైన చర్యలు తీసుకోలేదు. ఇది నిర్వహణ నాణ్యతపై ప్రభావం చూపుతుంది" అని కాగ్ నివేదిక పేర్కొన్నది. ట్రాక్ పునరుద్ధరణ, సిగ్నలింగ్, టెలికాం వంటి భద్రతకు సంబంధించిన కీలకమైన కార్యకలాపాలపై కేంద్ర బడ్జెట్‌లో మూలధన వ్యయం గత కొన్ని సంవత్సరాలుగా తగ్గిపోయిందని మరొక ఆంగ్ల వార్త పత్రిక తన కథనంలో వివరించటం గమనార్హం.

ఈ ఏడాదిలో కొత్త కవాచ్ లైన్లు ప్రారంభం కాలేదు : నివేదిక

న్యూఢిల్లీ: రైల్వే తన భద్రతా వ్యవస్థ కవచ్‌తో ఈ ఏడాది అక్టోబర్ వరకు ఎలాంటి కొత్త లైన్లనూ ప్రారంభించలేదు. ఈ విషయాన్ని భారతీయ రైల్వే పనితీరు నివేదిక పేర్కొన్నది. ది హిందూ బిజినెస్ లైన్ ప్రకారం, గతేడాది ఏప్రిల్-అక్టోబర్‌లో మాత్రం ఈ కవచ్ లైన్లు పది కిలోమీటర్ల మేర ఏర్పాటు కావటం గమనార్హం. ఈ ఏడాది అక్టోబర్ 31 వరకు రూ. 637 కిలోమీటర్ల లక్ష్యం ఉన్నదని పేర్కొన్నది.